
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం13, జనవరి 2024 16 పేజీలు




## యాసంగి సీజన్ పంటల సాగుపై జిల్లా కలెక్టర్ సమీక్ష



16లో...

# పండుగ వేళ పెరిగిన రద్దీ



2 లో..

ప్రత్యేక బస్సులు నడుపుతున్న అధికారులు

గమ్యస్థానాలకు సురక్షితంగా చేరేలా ఏర్పాట్లు

రద్దీ నియంత్రణకు పోలీస్‌శాఖ చర్యలు

**ప్రభాతవార్త, సూర్యాపేట:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని 65వ నెంబర్ జాతీయ రహదారిపై విపరీతంగా రద్దీ పెరిగింది. కళ్లు మూసి తెరిచే లోపు భారీ సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తున్నాయి. ముఖ్యంగా హైద్రాబాద్ నుండి విజయవాడకు భారీగా వాహనాలు వెళ్తున్నాయి. ఆర్‌టిసి బస్సులను అటుంచితే నాలుగు చక్రాల వాహనాలు పెద్ద సంఖ్యల ప్రయాణిస్తున్నాయి. నకిరేకల్, చౌటుప్పల్ టోల్‌గేట్‌ల వద్ద వాహనాలు బారులు తీరుతున్నాయి. శుక్రవారం వాహనాల రద్దీ మరింతగా పెరిగింది. రద్దీ నియంత్రణకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. రహదారుల పక్కన వాహనాలను పార్కింగ్

## ఏసీబీకి చిక్కిన జిల్లా రవాణా శాఖ అధికారి



వివరాలు 2లో..

వలిగొండ ప్రభాతవార్త: రూ.5వేలు లంచం తీసుకుంటూ జిల్లా రవాణా శాఖ అధికారి ఏసీబీకి చిక్కిన సంఘటన భువనగిరి ఆర్టీవో కార్యాలయంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం పోచంపల్లి మండలం కప్రాయపల్లి గ్రామానికి చెందిన గంగాదేవి ప్రవీణ్ ఈనెల 2వ తారీఖున తన లారీ నేషనల్ పర్మిట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. క్యాన్సిలేషన్‌కు డీటీఓ యాస సురేందర్ రెడ్డి తన డ్రైవర్ సింగం మల్లికార్జున్ ద్వారా రూ.12000 డిమాండ్ చేయడంతో అతను తన మిత్రుని సహాయంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.

## తీవ్రగాయాలతో జింక లభ్యం



16లో...

చింతపల్లి ప్రభాతవార్త: తీవ్ర గాయాలతో జింక లభ్యమైన సంఘటన చింతపల్లి మండలం కుర్మేడు గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీస్‌లు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కుక్కలు తర్మతూ గాయపడిన జింకను చూసి పోలీస్‌లకు స్థానికులు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన జింక వద్దకు చేరుకొని ప్రథమ చికిత్స నిమిత్తం చింతపల్లి పశు వైద్యశాలకు

## పంతంగి టోల్‌గేట్‌కు తాకిన సంక్రాంతి ట్రాఫిక్

రాకపోకలను సులభతరం చేసిన పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు..



16లో...

# పండుగ వేళ పెరిగిన రద్దీ

(మొదటి పేజీ తరువాయి..)

65వ నెంబర్ జాతీయ రహదారిపై చౌటుప్పల్ నుండి రామాపురం క్రాస్‌రోడ్డు వరకు నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలో ఉంది. ఒక టోల్‌గేట్ యాదాద్రి భువనగిరి జిల్లా, మరొకటి నల్లగొండ జిల్లా పరిధిలో ఉన్నాయి. దీంతో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. ఇదిలా ఉండగా రద్దీని తట్టుకునేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సంక్రాంతికి సుమారు 400 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 12 నుండి 14 వరకు ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్‌టిసి అధికారులు నిర్ణయించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోదాడ, మిర్యాలగూడ, సూర్యాపేట, నలగొండ, దేవరకొండ, నార్కెట్‌పల్లి, యాదగిరిగుట్ట డిపోలు ఉన్నాయి. ఏడు డిపోల్లో సుమారు 650 బసుసలు ఉండడంతో సంక్రాంతికి 400 ప్రత్యేక బస్సులు నడపాలని అధికారులు నిర్ణయించి నడుపుతున్నారు. ప్రయాణీకుల సంఖ్య పెరగడంతో ప్రత్యేక బస్సులను కూడా పెంచక తప్పడం లేదు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. దీంతో ప్రయాణీకుల సంఖ్య పెరిగి ప్రత్యేక బస్సులను కూడా పెంచాల్సి వచ్చింది. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌లు ప్రయాణీకులతో కిటకిటలాడుతున్నాయి. కొందరు ప్రయాణీకులు సదరు బస్సుల్లో ప్రయాణించలేక డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. మహిళలు సైతం చార్జీలు చెల్లించి తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తుంది. నేడు రద్దీ మరింత పెరగనుందని అధికారులు అంటున్నారు. రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రయాణీకులు గమ్యస్థానాలకు సురక్షితంగా చేరేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ వెళ్లాలంటే మూడు, నాలుగు బస్సులు మారాల్సిన పరిస్థితి నెలకొంది. నేరుగా బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇదిలా ఉండగా పోలీస్ శాఖ అధికారులు కూడా జాతీయ రహదారిపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నారు. రోడ్లపై పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 17 వరకు రద్దీ నియంత్రణకు, ప్రమాదాలు జరగకుండా చూసేందుకు పక్కా ప్రణాళికతో పోలీస్ శాఖ ముందుకెళ్తుంది. పొగ మంచు కురుస్తున్న నేపథ్యంలో ప్రయాణించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులు, సిబ్బంది డ్రైవర్లకు సూచనలిస్తున్నారు. జాతీయ రహదారిపై పెట్రోలింగ్ నిరంతరం కొనసాగుతుంది. పండుగ వేళ చోరీలు జరిగే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అదే విధంగా సంక్రాంతికి ఊరెళ్లే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ముందస్తుగానే పోలీసులు ప్రజలకు వివరిస్తున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్లు పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని పేర్కొంటున్నారు. ఇళ్ల పరిసరాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. విలువైన ఆభరణాలను ఇళ్లల్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో పెట్టాలంటున్నారు. అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తే సమాచారం తెలియజేయాలని, అత్యవసర సమయాల్లో డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ పండుగ వేళ జాతీయ రహదారి వాహనాల రద్దీతో నిండిపోయింది.

## కామ్రేడ్ యాదగిరి సేవలు చిరస్మరణీయం

**ఆలేరు ప్రభాతవార్త:**

కామ్రేడ్ మొరిగాడి యాదగిరి సేవలు ఆలేరు ప్రాంత ప్రజలకు చిరస్మరణీయమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ ఎగ్బల్ అన్నారు. శుక్రవారం కామ్రేడ్ మొరిగాడి యాదగిరి వర్ధంతి సభ టీఎన్జీవో భవనంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు ప్రాంతంలో కార్మికులు కర్షకులు పేదల కోసం ఉద్యమాలలో యాదగిరి నిరంతరం పేదలు పడుతున్న కష్టాలను తొలగించడం కోసం అన్ని వర్గాలు కలిసికట్టుగా ఉద్యమించాలని కోరుకునే వ్యక్తి అని అన్నారు. ఆయన ఈ ప్రాంతంలో గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించి ఉమ్మడి జిల్లాలోనే ఆలేరు ప్రాంతంలో బలమైన గీత కార్మిక సంఘం నిర్మాణం చేశారని అన్నారు. కమ్యూనిస్టులు కేవలం ఓట్లు సీట్ల కోసం పాకులాడే పార్టీలు కాదని, నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ మార్క్సిజం లెనినిజం అంతిమ లక్ష్యాలైన సమసమాజ స్థాపన కోసం ముందుకు నడవలసిన బాధ్యత కమ్యూనిస్టులకు ఉందని నమ్మిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ మోరిగాడి రమేష్, మండల కన్వీనర్ సంగీ రాజు, డివైఎఫ్ఐ నాయకులు భోనగిరి గణేష్, వడ్డెమాను విప్లవ్, కుమారులు మోరిగాడి విజయ్, మొరిగాడి అజయ్, సిపిఎం నాయకులు ఘనగాని మల్లేష్, సూదగాని సత్య రాజయ్య, వడ్డేమాన్ బాలరాజు, మోరిగాడి మహేష్, మోరిగాడి అశోక్, అంజయ్య, ఎక్కాల్దేవ్ భాస్కర్, గొడుగు దాసు, మోరిగాడి రాజు, ఘనగాని రాజు, గజ్జల నరసింహులు, బొప్పిడి యాదగిరి, ఎర్ర రాజు, మాదాని నవీన్, గొడుగు దాసు, దూసరి బిక్షపతి, కటకం సుదర్శన్, బండ సిద్ధులు, మహేష్, కూరెళ్ళ రవి తదితరులు పాల్గొన్నారు.



## గొర్రెల మేకల కాపరికి రూ.10 లక్షల జీవిత బీమా చేయాలి



**తుర్కపల్లి ప్రభాతవార్త:**

గొర్రెల మేకల కాపరికి 10 లక్షల జీవిత బీమా కల్పించాలని తుర్కపల్లి మండల గొర్రెల మేకల సంఘం అధ్యక్షుడు బొత్స రాములు యాదవ్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా గొర్రెల, మేకల పెంపకదారుల సంగం జిఎంపిఎస్ ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రాననఇన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండవ విడత డిడిలను కట్టిన వారందరికీ గొర్రెలను ఇవ్వాలని, చనిపోయిన గొర్రెలకు జీవిత బీమా రూ.12వేలు ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దయ్యాల నరసింహా, కార్యదర్శి మద్యపురం రాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సిహ్మా, ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం, సహాయ కార్యదర్శులు జోగు శ్రీనివాస్, కొండ శ్రీశైలం, ఎల్లముల సత్యనారాయణ, బుగ్గ చంద్రమౌళి, జిల్లా కమిటీ సభ్యులు గుండెబోయిన స్వామి, తెల్దూరి మల్లేష్, జెట్ట చిరంజీవి, కసరబోయిన చంద్రయ్య, నాయులు గంగాదేవి జంగయ్య, తుమ్మేటి బాలకృష్ణ, దేవునూరి బాలయ్య, పిడుగు బాబు, పసుల సత్యనారాయణ, క్యాసాని కొండల్, సంగి రాజు, బుడుమ సురేష్, గుంటి మహేష్, గునబోయిన ఐలయ్య, సిలిగిరి నర్సయ్య పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు స్వామివివేకానంద



**మోత్కూర్ ప్రభాతవార్త:**

ప్రపంచానికి, భారత దేశానికి ఆధ్మాత్మిక విలువలను చాటి చెప్పి మహనీయుడు స్వామి వివేకానంద అని బీసీ రిజర్వేషన్ సాధన సమితి(బీఆర్ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

శుక్రవారం మోత్కూరులో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద ఆదర్శంగా తీసుకొని నేటి యువత చెడు మార్గాలకు వెళ్లకుండా సన్మార్గంలో ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ఎస్ రాష్ట్ర నాయకులు మొర్రి శ్రీనివాస్ యాదవ్, స్థానిక నాయకులు కస్తూరి వీరస్వామి, మరాఠీ అంజయ్య, గద్దగూటి రవి, అన్నెపు యాకు, బోడ రవి, సంగిశెట్టి రూబెన్ శ్రవణ్ పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన జిల్లా రవాణా శాఖ అధికారి

(మొదటి పేజీ తరువాయి..)

ఏసీబీ అధికారుల సూచనతో శుక్రవారం చివరకు రూ.5వేలకు ఒప్పందం కూర్చుకుని ప్రవీణ్, డిటిఓ సురేందర్ రెడ్డి సూచనలతో డ్రైవర్ మల్లికార్జున్‌కు రూ.5వేలు లంచాన్ని ఇవ్వబోతుండగా అతను ఆర్టీఏ ఏజెంట్ భుషపాక అనిల్ కుమార్‌కి ఇవ్వమనగా అతను మరో ఏజెంట్ దాసరి సురేష్‌కి సూచించగా ప్రవీణ్ అతనకి అందించగా అతని వెనుక జేబులో పెట్టుకోగా నల్లగొండ రేంజ్ ఏసీబీ డిఎస్పి వై.వి. శ్రీనివాస్ బృందం పట్టుకున్నారు. అనంతరం జరిగిన విచారణలో డిటిఓ సురేందర్ రెడ్డితో పాటు ఆర్టీఏ ఏజెంట్ అనిల్, సురేష్‌ను పట్టుకొని వారి దగ్గర రూ.5వేలతో పాటు వారి దగ్గర ఉన్న మరో రూ.24వేలను, మొత్తం 29వేల నగదు రికవరీ చేసినట్లు తెలిపారు. సురేందర్ రెడ్డి డ్రైవర్ మల్లికార్జున పరారీలో ఉన్నట్టు తెలిపారు. సురేందర్ రెడ్డి అవినీతికి పాల్పడట్టు పూర్తి ఆధారాలు ఉన్నాయని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా రవాణా కార్యాలయంతో పాటు హైదరాబాద్‌లోని సురేందర్ రెడ్డి ఇంట్లో కూడా ఏసీబీ సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా సురేందర్ రెడ్డి ఎంవిఐగా గత 8 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ఇన్చార్జి జిల్లా రవాణా శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ దాడిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌స్పెక్టర్ రామారావు, ఖమ్మం జిల్లా ఇన్‌స్పెక్టర్ సునీల్, మహబూబ్ నగర్ ఇన్‌స్పెక్టర్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సీసీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం వేడుకలు




**ఆలేరు, ప్రభాతవార్త:**

జాతీయ యువజన దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి విభాగం వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నుండి వివేకానంద విగ్రహ కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి అధికారి దూడల వెంకటేశ మహేష్ మాట్లాడుతూ.. వివేకానంద అంటేనే యువతకు ఆదర్శమని, ఒక మోడల్ ని, అందరూ యువకులు వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఒక సంకల్పం తీసుకోవాలన్నారు. వారు తీసుకునే సంకల్పం ఒక గొప్ప లక్ష్యంగా ఉండాలని, ఆ లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకూడదన్నారు. అపజయాలు ఎన్నోచ్చినా విజయం సాధించేవరకు విశ్రమించకూడదని, ఇదే వివేకానంద జాతికి ఇచ్చిన సందేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాడెట్లు శ్రీజశ్విని, భాను, భావిక, శివకృష్ణ, శివకార్తీక్, వైష్ణవి, అఖిల, భావిక, సంగీత్, విజయ్, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించచారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సభ్యుడు పలుగుల రజిని కుమార్ మాట్లాడుతూ.. యువతకు స్ఫూర్తి ప్రదాత మార్గదర్శి భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశ దిశల చాటిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలుగుల రాజు, పలుగుల జనార్ధన్, పలుగుల భాస్కర్, పలుగుల శివకుమార్, కొండం శ్రీనివాస్, కొండం వేణు, రంగ మణికంఠ, పలుగుల సుజిత్, పలుగుల రవి పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నల్లగొండ అర్బన్, జనవరి 12, ప్రభాతవార్త: యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ పట్టణంలోని 30వ వార్డు హౌసింగ్ బోర్డుకాలనీలోని కమ్యూనిటీ హాల్ కాలనీవాసులకు యూత్ కాంగ్రెస్ నల్లగొండ అసెంబ్లీ అధ్యక్షులు షేక్ జహంగీర్ బాబా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మీశ్రీనివాస్ పాల్గొని ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.పోటీలలోని వి.రాధిక మొదటి బహుమతి కింద రూ. 10వేలు నగదు, రెండవ బహుమతి పి.హారిక రూ.8వేలు, మూడవ బహుమతి డి. లలితకు రూ.6వేలు, పి.మౌనిక రూ.4వేలు బహుమతులతోపాటు ప్రతి ఒక్కరికి చీరను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మీశ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్నిపురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యం లో మహిళల కోసం ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ పోలీస్ స్టేషన్ ఎస్ఐవిజయ, కాంగ్రెస్ నాయకులు ఎండి ఇమ్రాన్, సల్మాన్, కొప్పు ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీ



మహిళా అధ్యక్షురాలు నాంపల్లి బాగ్య, కాంగ్రెస్ నాయకులు సంకు కీర్తి, గిరీష్, లతీఫ్, నదీమ్, వాజిద్, సజ్జల్,నాగమణిరెడ్డి, కాలనీవాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొనన ప్రతి అమ్మాయిలకు బహుమతులు అందజేశారు.

# ఘనంగా స్వామి వివేకానంద 161వ జయంతి కార్యక్రమం

గుర్రంపోడ్, జనవరి 12, ప్రభాతవార్త: గుర్రంపోడ్ మండల పరిధిలో గల పాల్వాయి గ్రామంలో శుక్రవారం స్వామి వివేకానంద 161వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహంతో జరిపారు. కార్యక్రమంలోని భాగంగా పలువురు మాట్లాడుతూ స్వామి వివేకానంద 1863 జనవరి 12న జన్మించి 1902 జూలై 4న మరణించడం జరిగింది. తన బతుకి ఉన్న 39 సంవత్సరాలలో హిందూతత్వం చరిత్ర భారతదేశ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తి. రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు స్వామి వివేకానంద దేశాన్ని సంఘటితం చేసేందుకు బారతమాతను పూజించాలని పిలుపునిచ్చి సంస్కృతిక జాతీయవాదానికి బలమైన పునాది వేశారని



తెలియజేశారు. ఇతర దేశాలలో అడుగుపెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే. తను ఉన్న కాలంలో దేశం కోసం హిందూమతం కోసం ఎంతగానో కృషి చేశారని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టుపల్లి నిర్మల మణిపాల్‌రెడ్డి, మానసి చిన వెంకట్‌రెడ్డి, వెంకటాపురం అచ్చాలు, బైరెడ్డి సత్యనారాయణ, రంగరాజు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సత్యనారాయణ, వద్దేపల్లి యాదగిరి, మాలే పర్వత్‌రెడ్డి, వెంకటాపురం, శ్రీను, గిరి, శశికుమార్, గట్టుపల్లి భరత్, సిలివేరు శ్రీను, గిరి యాదయ్య,నడ్డి యాదగిరి, కొట్ట నరేష్, గిరి శ్రీకాంత్‌గౌడ్, కొండెడ్డి కొండల్, ఉప్పల మల్లేష్, గోగు శేఖర్, కొట్ట సురేష్, గిరిచిన్న మారయ్య, నేలపట్ల నరేష్, గిరి, శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు

నాగార్జునసాగర్,జనవరి 12, ప్రభాతవార్త: నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక సెయింట్ జోసఫ్ పాఠశాలలో అచ్చ తెలుగుదనము ఉట్టిపడేలా పాఠశాల ఆవరణ ముంగిట సిరులు చిందే రంగు, రంగుల రంగవల్లులతో, భోగి మంటలు, గొబ్బిళ్ళు, సంప్ర దాయ దుస్తులతో పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మొదటగా పాఠశాల యాజమాన్యం చిన్నారులకు భోగిపళ్ళను పోసి ఆశీర్వదించాయి. తరువాత విద్యార్థినులు రిషిత, వీక్షణ,ప్రవేశిక, అనూష, లిఖితలు తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ దుస్తులు ధరించి సంక్రాంతి పాటలకు నృత్యాలను చేశారు. విద్యార్థులు హరిదాసు, గంగిరెద్దుల వేషధారణ మావరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థినీ, విద్యార్థులతో బోగిమంటలను ఏర్పాటు చేసి గొబ్బెమ్మపాటలు పాడారు. ఆ తర్వాత విద్యార్థులు గాలి పాటలు ఎగురవేసి సంక్రాంతి సంబరాలకు ముగింపు పలికారు. అధ్యాపకులు చాలా అద్భుతంగా పిల్లలకు సంక్రాంతి పండుగ విశిష్టతను కళ్ళకు కట్టినట్లు చూపించారని విద్యార్థులకు తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించి వారికి ముందస్తు



సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ అన్నమ్మ, కరెస్పాండెంట్ బాలా ప్రిజ, సిస్టర్ క్లారా ఉపాధ్యాయులు హనుమకుమార్, శివకుమార్, కిరణ్, నాగార్జున, ఫహిమా, జానకి, నాగశిరీష, శాంతి, మల్లీశ్వరి, ఫర్వీన్, బాలమణి, ప్రవీణ్, సైదమ్మ, ఆస్మా,ఫర్హానలు పాల్గొన్నారు.

# గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ జీవితాలతో చెలగాటమాడింది: డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్

**నల్లగొండ అర్బన్, జనవరి 12, ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడి అనేక మంది చనిపోవడానికి కారణమైందని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ విమర్శించారు. శుక్రవారం డివైఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో జిల్లా సహాయ కార్యదర్శి గద్దపాటి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో ఉద్యోగ నోటిఫికేషన్‌లు వెయ్యక కాలయాపన చేసి టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజి జరిగిన స్పందించి నిరుద్యోగులకు న్యాయం చేయకపోవడంతో బిఆర్ఎస్ ప్రభుత్వం పతనం చెందిందని విమర్శించారు. ఈనూతన సంవత్సరంలో కొత్త ప్రభుత్వ జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ కల్పన సంవత్సరంగా చేయాలని నూతన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని యువతను మోసం చేస్తుందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతె కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి పడుతుందన్నారు. ఈసమావేశంలో డివైఎఫ్ఐజిల్లా కార్యదర్శి మల్లం మహేష్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి అక్రమ్ పాలాది కార్తీక్ కర్లపూడి రాము అవిశెట్టి కిరణ్, గుండాల నరేష్, నాగయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.



# అయోధ్య అక్షింతల పంపిణి

చండూరు రూరల్,12జనవరి, ప్రభాతవార్త:



అయోధ్యనుండి వచ్చిన శ్రీరామ పూజిత అక్షింతల పంపిణి కార్యక్రమాన్ని శుక్రవారం చండూరు మండలంలోని పుల్లెంల గ్రామంలో ప్రారంభించారు. స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటికీ పంపిణి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దైవం అయోధ్య శ్రీరామ చంద్రుని భవ్యమైన రామ మందిర నిర్మాణం పూర్తి అయి జనవరి 22న రాముల వారి విగ్రహ ప్రతిష్ట ,దేవాలయ ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. ఆ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ,సుఖ సంతోషాలతో ఉండాలని కోరకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బల మురళి మనోహర్‌రెడ్డి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, పాలకూరి రాములు, కొడతం కిరణ్‌కుమార్‌రెడ్డి,బొడ్డు సత్తయ్య, గానుగు విష్ణుమూర్తి, ఇరిగి శివ, బొబ్బల జనార్థన్‌రెడ్డి,మర్రెడ్డి రంగారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, జనవరి 12 ప్రభాతవార్త



నేటి యువత స్వామి వివేకానందుడి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డిలు అన్నారు. పీపల్ పహాడ్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహాన్ని వారు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ స.కార్య దర్శి గణపురం రాజేశ్వర్‌రెడ్డి, ఏనుగు సుదాకర్‌రెడ్డి, రామనగోని శంకర్, దూడల భిక్షం, బత్తుల జంగయ్యగౌడ్, సర్పంచు రాణి రంగారెడ్డి, ఎంపిటిజి జ్యోతి జంగయ్యగౌడ్, యాదయ్య, కృష్ణ, సహదేవ్, శంకర్, వెంకటేశం తదితరులున్నారు.

# గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడల పోటీలు దోహదం

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 12 ప్రభాతవార్త

గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడల పోటీలు ఎంతగానో దోహదపడుతుందని జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, సింగల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దోనూరి జైపాల్‌రెడ్డి, ఎంపిటిసి శివరాత్రి కవిత సాగర్, జక్కిడి జన్యంతరెడ్డిలు అన్నారు. నారాయణపురం ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్‌తో కలిసి వారు నియోజకవర్గ స్థాయి వాలీబాల్ క్రీడల పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రాజు, ఎంపిటిసిలు గాలయ్య, సర్పంచులు పాపయ్య, దోనూరు శేఖర్‌రెడ్డి, శ్రీను, భిక్షం, సత్తయ్య, యాదిరెడ్డి, గాలయ్య, ముత్యాలు, వెంటకేశం, చంద్రశేఖర్, గిరి, నాగరాజు, భిక్షమయ్య, నర్సింహ తదితరులున్నారు.



# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

కోదాడ రూరల్, జనవరి 12 (ప్రభాతవార్త



మండ పరిధిలోని తొగర్రాయి గ్రామంలో శ్రీ వివేకానంద యువజన సంఘం వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి, జాతీయ యువజన దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దేవాలయం వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి గ్రామ పెద్దలు పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ దొంగల లక్ష్మీ నారాయణ, ఎంపిటిసి లిక్కి గురవమ్మ, విశ్వహిందూ పరిషత్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి యాదా సురేష్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నందు లక్ష్మీనర్సి ంహశాస్త్రి మాట్లాడుతూ స్వామి వివేకానందుని జీవితం యువతకు ఆదర్శమని ఈ రోజు మనం చూస్తున్న రామ మందిర నిర్మాణం కొన్ని వేల కుటుంబాల త్యాగ, బలిదానాల ఫలితమన్నారు. ఈ సందర్భంగా గ్రామం నుండి 1992లో జరిగిన అయోధ్య రామజన్మభూమి కరసేవకు వెళ్లి వచ్చిన కీర్తిశేషులు కన్నెబోయిన నారాయణ, అమరబోయిన కృష్ణయ్యల కుటుంబ సభ్యులను శాలువా నూతన వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సంఘం సభ్యులు, యువకులు చాద్, కార్తీక్, ఖాసింబాబా, నరేష్, తేజ, శివ, ఉపేందర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపురంలో గడప గడపకు అయోధ్య అక్షింతలు

కోదాడ రూరల్, జనవరి 12 (ప్రభాతవార్త



పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం 5, 6 వార్డులో రామజన్మభూమి అయోధ్య ట్రస్టు నుండి వచ్చిన అక్షింతలను గడప గడపకు పంపిణీ చేసే కార్య క్రమాన్ని నాడు రామజన్మభూమి స్థలం వివాదంలో జరిగిన పోరాటం లో శ్రీరంగాపురం నుండి కర సేవకుడిగా వెళ్లిన పల్లా చంద్రయ్య మనవడు పల్లా సురేష్ ఆధ్వర్యంలో స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వార్డులో గడప గడపకు పంపిణీ చేశారు. ఈ సందర ్భంగా అయోధ్య రామ మందిర ట్రస్టు నుండి వచ్చిన జై శ్రీరామ్ కరపత్రాలను చూపుతూ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షులు వనపర్తి రామయ్య, పల్లా సురేష్, మున్సిపల్ చైర్మన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, చంద్రశేఖర్, మల్లు భిక్షారెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నూతన కమిటీల ఎన్నిక

అనంతగిరి, జనవరి 12 (ప్రభాతవార్త

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించే పోరాటంలో మాదిగ, ఉపకులాల ప్రజలను సన్నద్ధం చేసే క్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల నూతన కమిటీలను ఏపూరి రాజు మాదిగ అధ్యక్షతన ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అధ్యక్షులుగా కొండపల్లి సూరి, మీసాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మేడేపల్లి సురేష్, ఎంఎస్పి అధికార ప్రతినిధిగా కొండపల్లి ఉపేందర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు కుటుంబరావు, కుక్కల కృష్ణ, కొండపల్లి జాను, కస్తాల సోము, అమరబోయిన వీరబాబు, కొండపల్లి సైదులు పాల్గొన్నారు.



# 10809 ధరఖాస్తులు ఆన్‌లైన్

నడిగూడెం, జనవరి 12 (ప్రభాతవార్త

ప్రజాపాలనలో మండలంలో వచ్చిన ధరఖాస్తుల ఆన్‌లైన్ శుక్రవారం నాటికి అధికారులు పూర్తిగావించారు. మండలంలో 15 గ్రామపంచాయితీలు ఉన్నాయి. ఐదు గ్యారెంటీ పథకాలకు గాను ధరఖాస్తులను స్వీకరించగా 10809 ధరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్‌లైన్ చేశారు. ఆన్‌లైన్‌లో పేర్కొన్న ఫార్మాట్‌లో వివరాలన్నింటిని ధరఖాస్తుల్లో చూసి ఒక్కొక్కటిగా నమోదు చేశారు. ఈ నెల 17లోపు ధరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు పూర్తిగావించాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో నాలుగు రోజులు ముందుగానే పనులు వేగవంతం చేసి నమోదు పూర్తిగావించారు.

# మండలంలో రామ మందిర అక్షింతల పంపిణీ

నడిగూడెం, జనవరి 12 (ప్రభాతవార్త

అయోధ్య నుండి వచ్చిన రామ మందిర అక్షింతల కలశాలు గ్రామాలకు చేరడంతో అక్షింతల పంపిణీ కొనసాగుతుంది. ఈ నెల 22న అయోధ్యలో నిర్మించిన రామమందిరంలో ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరగనున్న నేపథ్యం లో మండలంలోని అన్ని గ్రామాల్లో రామభక్తులు అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేస్తున్నారు. గ్రామాల్లోని షిర్డి సాయిబాబా, శ్రీ కోదండరామస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల్లో అక్షింతల కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేస్తున్నారు. గత వారం రోజులుగా పంపిణీ కొనసాగుతుంది. శుక్రవారం కూడా ఆయా గ్రామాల్లో

# ఉద్రిక్తతల నడుమ మత్స్య సహకార సంఘం ఎన్నికలు

కోదాడ రూరల్, జనవరి 12 (ప్రభాతవార్త



మున్సిపల్ పరిధిలోని కొమరబండ మత్స్య సహకార సంఘం ఎన్నికలు శుక్రవారం ఉద్రిక్తతల నడుమ ముగిశాయి. సహకార సంఘంలో 9 డైరెక్టర్ స్థానాలకు 23 మంది అభ్యర్థులు పోటీ పడడం జరిగింది. వీరిలో కాంగ్రెస్, టిఆర్ఎస్ మద్దతుదారులున్నారు. ఎన్నికలు ముగియనున్న తరుణంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రామారావు కాంగ్రెస్ మద్దతు దారులను కలుస్తున్నాడంటూ కాంగ్రెస్‌కు చెందిన సంపెట రవి వర్గీయులు ఆరోపించిన నేపథ్యంలో ఇరువర్గాలు రాళ్లు రువ్వుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తం గా మారింది. కోదాడ రూరల్ పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టడంతో పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం ఎన్నికల్లో విజయం సాధించిన తొమ్మిది మంది డైరెక్టర్ల వివరాలను ఎన్నికల అధికారి అశోక్ విడుదల చేశారు. శనివారం గ్రామంలోని పాత గ్రామపంచాయితీ కార్యాలయంలో చైర్మన్ ఎన్నిక కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.

# పండుగలు మన వారసత్వ సంపదలు

మునగాల, జనవరి 12 (ప్రభాతవార్త



విద్యార్థులకు చదువుతో పాటు పండుగల ప్రాధాన్యతలు తెలియజేయడం వలన మన వారసత్వ సంపదను కాపాడుకోవచ్చని మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ అన్నారు. స్థానిక ప్రజ్ఞ హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గుణాత్మక విద్యతో పాటు పండుగల యొక్క ప్రాధాన్యతను తెలియజేయడం వలన మన సంస్కృతి సంప్రదాయాలు తెలియజేసినవారమవుతామన్నారు. తద్వారా భావితరాల వారికి మన ఆచార వ్యవహారాలను తెలియ జేయవచ్చన్నారు. గ్రామీణ వాతావరణాన్ని తలపించే విధంగా గృహ లంకరణలు, ముగ్గుల పోటీలు, గంగిరెద్దుల విన్యాసాలు, చిన్నారులకు భోగివళ్లు పోయుట, గాలి పటాలు ఎగురవేయడం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ చందా సతీష్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, నేహ్రూ, యాదగిరిరెడ్డి, జనార్ధన్, జ్యోతి, పుష్పలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.




# ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగికి ఘన సన్మానం

మునగాల, జనవరి 12 (ప్రభాతవార్త



కాశ్మీర్ బోర్డర్‌లో బోర్డర్ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ హోదాలో 21 సంవత్సరాల పాటు పనిచేసి విశిష్ట సేవలందించిన చిలుకూరు మండలం రామాపురం గ్రామానికి చెందిన పుసులూరు నాగసైదులును శుక్రవారం మండల పరిధిలోని నర్సింహపురంలో సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే దేశం మీద ప్రేమతో ఆర్మీలో చేరి దేశ సరిహద్దుల్లో ఎన్నో ఆపరేషన్లలో పాల్గొని విశిష్ట సేవలందించిన నాగ సైదులును నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశసేవకై ఆర్మీలో చేరి కొంత కాలం పనిచేసి తదనతరం సామాజిక సేవలో పాల్గొని మిగిలిన వారికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కిన్నెర నాగరాజు, బొడ్డు శ్రీనివాసరావు, కారంగుల సైదులు, బొమ్మ వాసుదేవరావు, సాగర్ల మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీ పట్టివేత

అనంతగిరి, జనవరి 12 (ప్రభాతవార్త



అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ ట్రిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా శుక్రవారం తెల్లవారుజామున జగ్గయ్యపేట నుండి కోదాడకు గోండ్రియాల గ్రామం మీదుగా ఇసుకను తరలిస్తున్న ట్రిప్పర్‌ను గ్రామ శివారులో పట్టుబడి చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మంగలి తండా నుండా కోదాడకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సైతం దుర్గాపురం క్రాస్‌రోడ్డు వద్ద పట్టుకున్నారు. ఈ మేరకు లారీ, ట్రాక్టర్ డ్రైవర్లు జి. రాజు, తేజావత్ సాయి బిక్కులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

# మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలు పెంచాలి

నడిగూడెం, జనవరి 12 (ప్రభాతవార్త

గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నందున వేతనాలు పెంచాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. నెలకు రూ. 8500 మాత్రమే చెల్లిస్తుండడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సర్వీసును క్రమబద్దీ కరించాలని, వేతనాలను పెంచాలని, గత ప్రభుత్వానికి విన్న వించినప్పటికీ స్పందన కొరవడిందన్నారు. వేతనాలు కూడా నెలవారీగా ఇవ్వక పోవడంతో ఎంతో మంది మల్టీపర్పస్ వర్కర్లు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను రూ. 25 వేలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. చెల్లిస్తున్న వేతనాలు కుటుంబ ఖర్చులకు సరిపోక అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం స్పందించి వేతనాలను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 12 ప్రభాతవార్త*



స్వామి వివేకానంద జయంతి వేడుకలను శుక్రవారం నారాయణపురంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలని బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, జిల్లా నాయకులు సూరపల్లి శివాజీలు అన్నారు. ఈ కార్యక్రమంలో వంగరి రఘు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, గొల్లూరి యాదయ్య, గూడూరు మంజునాధరెడ్డి, నాగరాజు, అశోక్, జంగయ్య, గిరి, శ్రవణ్, ప్రవీణ్, రవి, సాయి, మధు, మిరుపం తదితరులున్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

*చండూరు,12జనవరి, ప్రభాతవార్త:*



చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం బిక్షమయ్య అధ్యక్షతన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శ్రీ మార్కండేయ దేవాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి గౌరవ సలహాదారు కోడి గిరిబాబు,ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, ఉభయ దేవాలయ చైర్మన్ రావిరాల నగేష్, పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు జూలూరు ఆంజనేయులు , పున్న ధర్మేంద్ర, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి కర్నాటి మార్కండేయ, సీనియర్ పద్మశాలి సంఘం నాయకులు పున్న సైదులు, చెరిపల్లి ఆంజయ్య, ప్రచార కార్యదర్శి చిట్టిపోలు వెంకటేశం, కార్యవర్గ సభ్యులు పులిపాటి గోపయ్య, చెరుపల్లి కృష్ణయ్య, ఏలె సుధాకర్, కర్నాటి శ్రీనివాసులు, రుద్ర యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## డాన్‌బోస్కో కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

*చండూరు రూరల్,12జనవరి, ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీలోగల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో శుక్రవారం ఘనంగా సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు కార్యక్రమంలో పాల్గొని అందమైన ముగ్గులు వేసి అలంకరించి ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్,ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరి రెడ్డిలు విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సండుద తెలుగు ప్రజల లోగిళ్లలో ఆనందాన్ని ఆరోగ్యాన్ని పంచాలని దేవుని ఆశిస్సులను పొందాలని కోరుకున్నారు.

## కలెక్టర్‌కు అక్షింతలు అందజేసిన సాగర్ కౌన్సిలర్

**నాగార్జునసాగర్, జనవరి 12, ప్రభాతవార్త:** నందికొండ కౌన్సిలర్ శుక్రవారం నల్లగొండ జిల్లాకలెక్టర్ హరిచందనను మర్యాదపూర్వకంగా కలిసి అయోధ్య అక్షింతలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్‌కు అయోధ్య అక్షింతలు అందజేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అక్షింతలు అందించిన వారు ఈర్ల రామకృష్ణ, రమేష్ జి., మంగ్తానాయక్, మోహన్ నాయక్, ఆదాస్ విక్రమ్ తదితరులు ఉన్నారు.

## ఆర్గానిక్ పంటలపై అవగాహన కార్యక్రమం

*కోదాడ రూరల్, జనవరి 12 ప్రభాతవార్త*

ఆర్గానిక్ పంటలతో ప్రజలకు అనేక రకాల ప్రయోజనాలు కలుగుతాయని స్వచ్ఛత ఆర్గానిక్ పంటల నిర్వాహకులు శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తన యొక్క జీతాన్ని లెక్కచేయకుండా ప్రజలకు ఎంతో కొంత ఆరోగ్యం విషయంలో మేలు చేయాలని తనకున్న స్వంత భూమిలో ఆర్గానిక్ పంటలు, నూనెలు తయారు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 15వ తేదీన ఆరోగ్యమే మహాభాగ్యం మన ఆరోగ్యాన్ని తిరిగి వంట గది నుండి పొందడం ఎలా అనే కార్యక్రమాన్ని తమ వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పద్మశ్రీ డాక్టర్ ఖాదర్ వలీ విచ్చేయుచున్నారని, ఆరోగ్య సూత్రాలు పాటించే ప్రతి ఒక్కరికీ అహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు. ఆర్గానిక్ నూనెల వలన బిపి, షుగర్, థైరాయిడ్, క్యాన్సర్, కిడ్నీ, హార్ట్ లివర్, గ్యాస్, గుండె సంబంధిత వ్యాధులతో భాదపడుతున్న వారు అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులను చిరుధాన్యాల ఆహారం ద్వారా తగ్గించుకోవాలంటే ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖాదర్‌వలీ ఆరోగ్య సంబంధిత ముఖ్య సూచనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంత ప్రజలు, వ్యవసాయదారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.


## మొదలైన మట్టి మాఫియా

*అనంతగిరి, జనవరి 12 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామ శివారులో మట్టి తవ్వకాలు ముమ్మరంగా జరిపి కోదాడకు తరలిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. భారీ వాహనాలతో మట్టిని కోదాడకు తరలించడం వలన వాహన చోదకులకు కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు సమన్వయంతో మట్టి మాఫియా చెలరేగిపోతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి అనమతులు లేకుండా మట్టి తవ్వకాలను జరుపుతున్నారని స్థానికులు ఆరోపించడమే కాకుండా యధేచ్ఛగా అక్రమ మట్టి రవాణా చేస్తున్న మట్టి మాఫియాను అడ్డుకున్నారు. వ్యాపారులు మట్టిని వెంచర్లకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం ఆరోపిస్తున్నారు. భారీ వాహనాలతో మట్టిని తరలించడం వలన కోదాడ నుండి వాయిలసింగారం వచ్చే రహదారి గుంతలమయంగా మారి ప్రమాదాలకు దారి తీస్తుందని, భారీ వాహనాలు రావడం వలన రాళ్లు ఎగిరివచ్చి వాహన చోదకులకు తగులుతున్నాయని, దీని వలన భారీ ప్రమాదాలు వాటిల్లే ప్రమాదం ఉందని అధికారులు స్పందించి భారీ వాహనాల ద్వారా మట్టి రవాణాపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతునా న్నరు.

## నర్సన్న భీమా,కుటుంబానికి ధీమా

*చండూరు ,12జనవరి, ప్రభాతవార్త:*



లక్ష్మినర్సింహస్వామి ప్రమాద బీమా అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా మాజి ఎంపి బూర నర్సయ్య గౌడ్‌ని శుక్రవారం చండూరు మున్సిపాలిటీ బిజెపి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా సమావేశానికి వచ్చిన నాయకులు, కార్యకరకతలకు 150 రూపాయలకు 5లక్షల ప్రమాద భీమా గురించి పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కోమటి వీరేశం, చండూరు మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి పందుల సత్యం గౌడ్, మాదగోని వెంకన్నలు పాల్గొన్నారు.

## రవీంద్ర నగర్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు

*నల్లగొండ అర్బన్, జనవరి 12, ప్రభాతవార్త:*



నల్లగొండ పట్టణంలోని రవీంద్రనగర్ శ్రీశ్రీశ్రీ విజయ గణపతి సేవా సమితి ఆధ్వర్యంలో విజయ గణపతి సరస్వతి దేవాలయం నందు కాలనీ వాసులకు శుక్రవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా విజయ గణపతి సేవాసమితి అధ్యక్షులు నంద్యాల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతిలో భాగంగా తెలుగు మాట్లాడే ప్రాంతాలలో రైతులు పండించిన పంట చేతికి వచ్చిన తరువాత సంక్రాంతి పండుగ ఎక్కువ జరుపుకుంటారన్నారు. కాలనీవాసులు వేసినా ముగ్గులను చూసి అభినందించి బహుమతులను ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పాదూరి మోహన్‌రెడ్డి, సురేరెడ్డి సరస్వతి, బోయినపల్లి పురుషోత్తం రావు,ఐతరాజు శివ, చంద్రకళ, జయంతి, సంతు,పవన్, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రియాంక గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కటింగ్

*నల్లగొండ అర్బన్, జనవరి 12, ప్రభాతవార్త:*

ఏఐసిసి జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ఐదవ వార్డు శ్రీనివాసకాలనీలో కేక్‌కట్ చేశారు. అనంతరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు టిపిసిసి ప్రతినిధి ఇంతియాజ్ హుస్సేన్, మాజీ కౌన్సిలర్ ఇంతియాజ్ అలీ చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. జక్కల లలిత ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు గోలిజయమ్మ, నాయకులు కంచర్ల ఆనంద్‌రెడ్డి, కనగంటినరేందర్ గౌడ్, కంభంపాటి జానయ్య, రిజ్వాన్, సిహెచ్ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్

*కోదాడ రూరల్, జనవరి 12 ప్రభాతవార్త*

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు కైట్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి, డాక్టర్ వంగ వీటి భరత్‌చంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కట్టకొమ్ముగూడెం క్రాస్‌రోడ్డు వద్ద బైపాస్‌లో గల ఖాళీ స్థలంలో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి గల యువతీ యువకులు ఈ ఫెస్టివల్‌లో పాల్గొనాలని తెలిపారు. పోటీలో పాల్గొనదలచిన వారు వారి పతంగులను వారే తెచ్చుకోవాలని వారు తెలిపారు. స్వయంగా తయారు చేసిన భిన్నంగా గల పతంగులకు బహుమతులు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

*నార్కట్‌పల్లి, జనవరి 12 ప్రభాతవార్త*

రైతులకు ముఖ్యమైన పండుగ సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు అందజేయడంతో పాటు సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించ డానికే పాఠశాలలో సంక్రాంతి సంబరాలను విద్యార్థులతో నిర్వహించా మని ఓక్‌ట్రీ పాఠశాల చైర్మన్ గింజల నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలను ధరించి రంగురంగుల మకరసంక్రాంతి ముగ్గులను ఆనందోత్సాహంతో వేసి పాల్గొన్నారు. భోగి మంటలు ఆటపాటలతో కనువిందు చేశారు. సంబరాలలో ఏర్పాటు చేసిన భోగి మంటలు, ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసు కార్తనలు, భోగి పండ్లు వంటి విశేష అంశాలను పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు వివరించారు. రంగవల్లి పోటీలలో గెలిచిన విద్యార్థులకు ఆయన , డైరెక్టర్ గడ్డం మంగారెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం అందరూ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## 14న గోదా రంగనాయక స్వామి కళ్యాణం

*కట్టంగూర్,జనవరి 12, ప్రభాతవార్త*

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో భోగి పండుగ రోజున ఈనెల 14 ఆదివారం గోదా రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ తెలిపారు. కల్యాణోత్సవం సందర్భం గా ఆదివారం నిర్వహించే పూజా కార్యక్రమాల ఆయన వివరించారు. ఉదయం 9 గంటలకు స్వామివారి అభిషేకాలు 11 గంటలకు సహస్ర పుష్పార్చన మధ్యాహ్నం 12:30 గంటలకు తలంబ్రాలు కలుపుట, ఎదుర్కోలు ఉత్సవం సాయంత్రం నాలుగు గంటలకు గోపూజ సాయంత్రం ఐదు గంటల 15 నిమిషాలకు గోదూళి వేళ శ్రీ గోదా రంగనాయక స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించబడును. అనంతరం మంగళ హారతి తీర్థప్రసాద వితరణ జరుగును. కల్యాణోత్సవంలో కూర్చునేందుకు ఆసక్తిగల దంపతులు ఆలయ పూజారిని సంప్రదించాలని కోరారు.

## భేటీ బచావో, భేటీ పడావో కార్యక్రమం

*చింతపల్లి ప్రభాతవార్త:*



చింతపల్లి మండలంని గొల్లపల్లి అంగన్వాడీ సెంటర్‌లో సూపర్వైజర్ జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో అదేవిధంగా చింతపల్లి అంగన్వాడీ సెంటర్ నాలుగు లో సూపర్వైజర్ సుగుణ ఆధ్వర్యంలో భేటి బచావో, భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆడపిల్లలు అన్ని రంగాలలో రానించాలని, రక్తహీనత రాకుండా రాగి జావా లాంటి పౌష్టికాహారం తీసుకోవాలని, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 100, మహిళా భద్రత 181 గురించి, కిషోర బాలికలకు బాల్య వివాహలు చేసుకోవటం వలన కలిగే అనర్థాల గురించి, మహిళా సాధికారత గురించి వివరించడం జరిగింది. అలాగే గర్భిణీ స్త్రీలు పోషకహారం తీసుకోవాలని, రక్తహీనత, గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వినోద్, రజిత, పద్మావతి, ఆయా పద్మమ్మ, రాణి, పుల్లమ్మ, తల్లులు, కిషోర్ బాలికలు, పిల్లలు హాజరయ్యారు.

## భక్తిశ్రద్ధలతో కూడారై ఉత్సవం

*నార్కట్‌పల్లి, జనవరి 12 ప్రభాతవార్త*



ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా నిర్వహించే కూడారై ఉత్సవాన్ని మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కారంపూడి కృష్ణమాచారి, నర్సింహ్మాచారిల ఆధ్వర్యంలో తెల్లవారుఝామునే అమ్మవారికి అభిషేక ములు, పాశుర పఠనం, విష్ణుసహస్రనామాలు, లలితా సహస్ర నామాలను పించిన అనంతరం మహిళలంతా కూడారై ఉత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అందరికీ కూడారై గంగాళాలను అందజేశారు. ధనుర్మాస పూజా కార్యక్రమాలలో భాగంగా నిర్వహించే గోదా కళ్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ బండారు శ్రీనివాస్ గీతలు కోరారు. కార్యక్రమంలో బెల్లి దశరథ, బిల్లకంటి శ్రీకాంత్, పసునూరి పాండురంగయ్య, స్థానిక మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలి

**నడిగూడెం, జనవరి 12 ప్రభాతవార్త** ;ప్రభుత్వ పాఠశాలల్లో తొలగించిన స్కావెంజర్లను తిరిగి నియమించాలని ఎస్ఎంసి సభ్యులు కోరుతున్నారు. మూడేళ్లుగా స్కావెంజర్లు లేకపోవడంతో పాఠశాలల్లో పారిశుద్యం పడకేస్తుంది. మన ఊరు – మన బడి పనులు జరుగుతున్న పాఠశాలల్లో మాత్రం తిరిగి స్కావెంజర్లను విధుల్లోకి తీసుకుని మిగిలిన పాఠశాలలను విస్మరించారని వారంటున్నారు. ఆయా గ్రామపంచాయితీల్లో జనాభాకు అనుగుణంగా తక్కువ సంఖ్యలో మల్టీపర్పస్ వర్కర్లు ఉన్నారు. గ్రామాల్లో పారిశుద్య పనులతో పాటు ఇతర పనులు చేపట్టడం భారంగా పరిణమించిన తరుణంలో పాఠశాలల్లో పారిశుద్య పనులు నిర్వహించలేకపోతున్నారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం స్పందించి తొలగించిన స్కావెంజర్లను నియమించేలా చర్యలు తీసుకోవాలని పలువురు ఎస్ఎంసి సభ్యులు కోరుతున్నారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వినతిపత్రం అందజేత

*చిట్యాల రూరల్, జనవరి 12, ప్రభాతవార్త:*

తెలంగాణ విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష కింద గత 20ఏళ్ళుగా భవిత/ఐఇఆర్‌పి కేంద్రాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఐఇఆర్‌పి (ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్) పేరుతో ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను తగిన విద్యార్హతల ప్రకారం వెంటనే క్రమబద్ధీకరించి, కనీస పే స్కేలును అమలు చేయాలని కోరుతూ తెలంగాణ సమగ్ర కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బోయ శ్రీనివాసులు ఆధ్వర్యం లో ఆ సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు శుక్రవారం టిపిసిసి అధికార ప్రతినిధి, హర్షవర్ధన రెడ్డితో కలిసి విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంకు వినతిపత్రం అందజేశారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను సిఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్



ఆపరేటర్లు, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు, సిస్టం అనాలిస్టులు, ఐఈఆర్‌పి, మెసెంజర్లు, కెజిబివిల్లోని సిఆర్‌టిలందరిని క్రమబద్ధీకరించాలన్నారు. కాంట్రాక్టుతో పాటు ఇతర హోదాలలో పనిచేస్తున్న 22వేల మంది ఉద్యోగులు గత 20 ఏండ్లుగా విధులు నిర్వర్తిస్తున్నా కనీస వేతనం కూడా తమకు అందడం లేదన్నారు. కష్టానికి తగిన ఫలితం దక్కకపోగ ఉద్యోగ భద్రత కూడా లేకపోవడంతో తాము అనేక కష్టాలను ఎదుర్కోంటున్నామని చెప్పా రు. ప్రభుత్వం భర్తీ చేయాలనుకున్న 1523 (796 ఎస్‌జిటి, 727 స్కూల్ అసిస్టెంట్) స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టుల్లో ఐఈఆర్‌పిలను క్రమబద్ధీకరించాలని పేర్కొన్నారు. దీనికి వెంటనే స్పందించి ప్రిన్సిపాల్ సెక్రటరీ ఈవిషయం మా పరిశీలనలో ఉందని, కమీషనర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, జేఏసి రాష్ట్ర అధ్యక్షురాలు స్వరూప రాణి, షేక్ పాషా తదితరులు ఉన్నారు.

## అయోధ్య సీతారాములు అక్షింతలు ఇంటింటికి అందజేత

*చిట్యాల, జనవరి 12, ప్రభాతవార్త:*

చిట్యాల పట్టణంలో శ్రీరామభక్త మండలి ఆధ్వర్యంలో శ్రీ అయోధ్య శ్రీరాములు అక్షింతలు స్థానిక శ్రీ కనకదుర్గా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలను అర్చకుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయం నుండి సీతరామ లక్ష్మణ హనుమంతు విగ్రహాలను ఊరేగింపుగా దుర్గా ఆలయానికి ఏఎంసి చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ కూరేళ్ళ లింగస్వామి, మున్సిపల్ కౌన్సిలర్ పందిరిగీతారమేష్, సిలివేరు మౌనిక శేఖర్, పాటి మాధవరెడ్డిలు తీసుకువచ్చి కలశ స్థాపన పూజలను నిర్వహించారు. అనంతరం అక్షింతలతో పట్టణంలో ప్రత్యేక భజనలతో ఊరేగింపును నిర్వహించి ఇంటింటికి పంపిణీ చేశారు. అంతకుముందు అయోధ్య రామాలయ నిర్మాణానికి కరసేవలో పాల్గొన్న కన్నెబోయిన మహాలింగం, సూర్యనారాయణ అంబరీష్ శర్మ, నాశబోయిన నరసింహ, గుండ్ల నర్సింహ్మా, పొట్లపల్లి అశోక్‌లను పట్టణ ప్రజలు సన్మానించారు. ఈకార్యక్రమంలో ఏఎంసి మాజీచైర్మన్ పందిరి శ్రీనివాసులు,పిఏసిఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, ఆలయాల చైర్మన్లు



రంగావెంకన్న, శీలా సత్యనారాయణ, ఎడ్ల అనంతరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, బొబ్బల శివకుమార్‌రెడ్డి, చికిలంమెట్ల అశోక్, కూరేళ్ల శ్రీను, గంజి గోవర్ధన్,ఎడ్ల మహాలింగం,గుండాల నరేష్‌గౌడ్,చిత్రగంటి ప్రవీణ్ పాల్గొన్నారు.

## దీక్షా నియమాలను పాటించేలా గురుస్వాములు కృషి చేయాలి

### 18వ పడి పూర్తి చేసిన గురుస్వామికి ఘన సత్కారం

*నార్కట్‌పల్లి, జనవరి 12 ప్రభాతవార్త*

మాల ధారణ చేసిన అయ్యప్ప మాలాధరులు దీక్ష నియమాలను పాటించేలా గురుస్వాములు కృషి చేయాలని అఖిలభారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెందోట సోము అన్నారు.గురువరాం 18 వ పడిపూర్తి చేసుకున్న పర్రెపాటి గోపాల్ గురుస్వామి గౌరవార్థం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.మాలలు ధరించే స్వాములు సంబంధించిన నియమాలను విధిగా తూచా తప్పకుండా పాటించేలా గురుస్వాములు కృషి చేయాలని అన్నారు.జాతి, మత, కుల వివక్ష లేకుండా ప్రతీఒక్కరూ దీక్షా నియమాలను పాటించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ చైర్మన్ బెల్లి వెంకన్న అన్నారు.కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విచ్చేసిన ఆయన స్వాములు సాత్విక ఆహారాన్ని మాత్రమే స్వీకరించాలని, ప్రతి ఒక్కరూ నియమాలను తప్పకుండా పాటించి దీక్షను విజయవంతం



చేసుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో బాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, దేవాలయ చైర్మన్ చొల్లేటి బ్రహ్మాచారి, వైస్ చైర్మన్ గుంటోజు రమేష్, ప్రధాన కార్యదర్శి చొల్లేటి శ్రీనివాస్, కోశాధికారి గడగోజు సత్యం, ధర్మకర్తలు భిక్షమాచారి, రాపర్తి మోహన్, నగేష్,ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమం

*నార్కట్‌పల్లి, జనవరి 12 ప్రభాతవార్త*



దశాబ్దాల నాటి నుండి హిందువుల చిరకాల వాంఛగా ఉన్న అయోధ్య శ్రీ రాముని ఆలయ నిర్మాణం పూర్తి కావస్తుండడం హిందువులందరికీ ఎంతో గర్వ కారణమని చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ మల్గ బాలకృష్ణ అన్నారు.శ్రీ రామ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ ద్వారా దేశంలోని ప్రతి ఇంటికి రాముని పాదాలను స్పృషించిన అక్షింతలను అందించే కార్యక్రమంలో భాగంగా చెర్వుగట్టుకు చేరుకున్న రాముని అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఆలయ ట్రస్ట్ వారు సూచించినట్లుగా ఈ నెల 22న దీపాలను వెలిగించి అఓఇంతలను ధరించాలని అన్నారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వార్డు సభ్యులు కోక శోభ సంజీవ, రాగిపని శంకరాచారి, ఖమ్మంపాటి శంకర్, మిర్యాల రమేశ్ ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతపై అవగాహన

*నార్కట్‌పల్లి, జనవరి 12 ప్రభాతవార్త*



మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని వారికి ప్రభుత్వం ఎంతో షమాయసహకారాలను అందిస్తుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరిత అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడి –4 కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా సాధికారత పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు లక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

# జై శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు

*చిట్యాల, జనవరి 12, ప్రభాతవార్త:*

విద్యార్థులకు పాఠశాల చదువు మాత్రమే కాకుండా జికె, కరెంట్ అఫైర్స్‌లో కూడా పట్టు ఉండాలని మండల విద్యాధికారి కూకుట్ల నర్సింహ్మా, చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన సుంకరి రాము జ్ఞాపకార్థం తోటి మిత్రులు జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ హైస్కూల్‌లో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరైమాట్లాడారు. విద్యార్థుల్లో సృజనాత్మకశక్తిని, ప్రతిభను వెలికితీసేవి క్విజ్ పోటీలేనని అన్నారు. పోటీతత్వం ఉన్నప్పుడే నేరుకోవాలన్న జిజ్ఞాస విద్యార్థుల్లో పెరుగుతుందని చెప్పారు. తల్లిదండ్రులు తర్వాత స్నేహితుడే ప్రతి ఒక్కటి చూసుకుంటాడని స్నేహం యువతకు మంచి చెడూ నేర్పిస్తుందన్నారు. స్నేహితుని జ్ఞాపకార్థంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీల్లో మండలంలోని ఎలికట్టె, ఉరుమడ్ల గ్రామాల్లోని జెడ్పి ఉన్నత పాఠశాల, ప్రగతి హైస్కూల్, చిట్యాల మున్సిపాలిటీ జెడ్పి ఉన్నత పాఠశాల,గ్రీన్‌గ్రోవ్ హైస్కూల్, ఠాగూర్ విద్యాలయానికి చెందిన విద్యార్థులు



క్విజ్ పోటీలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలోపిఆర్‌టియు తెలంగాణ నల్లగొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు బాదం భిక్షపతి, తాళ్లవెల్లంల సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్, ఎంపిటిసి సభ్యుడు వడ్డేపల్లి లక్ష్మీపతి, గ్రీన్‌గ్రోవ్ పాఠశాల డైరక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,ఏఓ పోల గోవర్ధన్, ఉరుమడ్ల జైశ్రీరామ్ యూత్ సభ్యులు, మిత్ర బృందం, వివిధ పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్‌సర్క్యూట్‌తో కారు దగ్ధం

*చిట్యాల రూరల్, జనవరి 12, ప్రభాతవార్త:*



షార్ట్ సర్క్యూట్‌తో కారు దగ్ధమైన ఘటన చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లబెల్లి మోహన్‌రావు అతని స్నేహితుడు శివతో కలిసికారులో హైదరాబాద్ నుండి గుంటూరుకు వెళుతున్నారు. వీరు ప్రయాణిస్తున్నకారు మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వద్దకు రాగానే ప్రయాణంలో ఉన్న కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమై కారులో నుంచి ఇద్దరు వెంటనే దిగడంతో పెను ప్రమాదం తప్పింది. సకాలంలో ఫైర్ ఇంజన్ రాకపోవడంతో కారు పూర్తిగా మంటల్లో పూర్తిగా కాలిపోయింది. ప్రమాదం సమయంలో కారులో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా కారులో మంటలు చెలరేగి ఉంటాయని భావిస్తున్నారు. ప్రమాద సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ఫైరింజన్‌ను రప్పించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కారును జాతీయ రహదారిపై నుండి ప్రక్కకు తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలాధరుల ఇరుముడి కార్యక్రమం

*నార్కట్‌పల్లి, జనవరి 12 ప్రభాతవార్త*



నియమ నిష్ఠలతో మాలధారణ చేసి అయ్యప్పను కొలుచుకునే స్వాములు తమ దీక్షా విరమణ సమయంలో ఇరుముడి కట్టుకుని శబరిమలకు వెళ్ళే భక్తులు అన్ని జాగ్రత్తలు తీసుకుని క్షేమంగా వెళ్ళి రావాలని స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప అన్నారు.శుక్రవారం మండలం లోని మాండ్ర గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో ఆమె పాల్గొని అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో గురుస్వాములు గుండు నర్సింహ్మా, ఉత్తరపల్లి కరుణశ్రీ, గుండు నర్సమ్మ, దొండ చిన్న, రమేష్, చిన్న, పంగ రామలింగయ్య, గుండు సుగుణమ్మ, అంజలి,అయ్యప్ప భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి జనవరి 12 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు,బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి



*చిట్యాల రూరల్, జనవరి 12, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవాన్ని ఆ గ్రామ యువకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. యువత జాతీయ విలువలు కలిగిన పౌరులుగా, భారతీయ సాంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా జీవన విధానాన్ని కలిగి ఉండాలని పలువురు వక్తలు కోరారు. స్వామి వివేకానంద అడుగుజాడల్లో యువత నడవాలని వారుపిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో చెన్నోజు సాయికిరణ్‌చారి, వార్డు సభ్యులు బుంగ కిరణ్, బుంగ రాజేందర్, ఆవులమహేష్, ఆవుల స్వామి, గిరి, ఆవుల సత్యనారాయణ, బుంగ వంశీ చరణ్, ఆవుల మల్లేష్, ఆవులనవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు స్వామివివేకానంద

*మోత్కూర్ ప్రభాతవార్త:*

ప్రపంచానికి, భారత దేశానికి ఆధ్యాత్మిక విలువలను చాటి చెప్పి మహనీయుడు స్వామి వివేకానంద అని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బిఆర్ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మోత్కూరులో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లా డుతూ.. స్వామి వివేకానంద ఆదర్శంగా తీసుకొని నేటి యువత చెడు మార్గాలకు వెళ్లకుండా సన్మార్గంలో ప్రయాణించాలని కోరారు. ఈ కార్య్ర కమంలో బిఆర్ఎస్ఎస్ రాష్ట్ర నాయకులు మొర్రి శ్రీనివాస్ యాదవ్, స్థానిక నాయకులు కస్తూరి వీరస్వామి, మరాఠీ అంజయ్య, గద్దగూటి రవి, అన్నెపు యాకు, బోడ రవి, సంగిశెట్టి రూబెన్ శ్రవణ్ పాల్గొన్నారు.



# విద్యార్థులకు గురుకుల స్టడీ మెటీరియల్ అందజేత

*చిట్యాల రూరల్, జనవరి 12, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరంలో ఐదు తరగతి గురుకుల పాఠశాలలో చేరేందుకు ఫిబ్రవరి 11న నిర్వహించే గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సన్నద్ధమయ్యేందుకు గాను ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ కొనుగోలు చేసిన గురుకుల స్టడీ మెటీరియల్స్ ను శుక్రవారం పంపిణీ చేసి మాట్లాడారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు గురుకుల విద్య వరమని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్టడీ మెటీరియల్స్ ను ఉపయోగించి గురుకులాల్లో సీటు సాధించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య, విద్యా కమిటీ చైర్మన్ మేడి ఉపేందర్, నాయకులు మేడి నర్సింహ్మా, సంస్థ సభ్యులు ఏల్లాచారి, లింగస్వామి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కూడారై ఉత్సవం

*చిట్యాల రూరల్, జనవరి 12, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలోని శ్రీ సీతారామాంజనేస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా కూడారై ఉత్సవాలను శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా 106 గంగాళాలలో ప్రసాదాలను పెట్టి ప్రత్యేక పూజలను చేసి 27వ పాశురంతో అర్చనలు నిర్వహించారు. భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి




పల్లా నర్సిరెడ్డి

**దేవరకొండ,12జనవరి, ప్రభాతవార్త:**
జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని పల్లా నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకొండలోని పల్లా పర్వతరెడ్డి భవన్‌లో సిపిఐ నియోజకవర్గ సమావేశం జూలూరి వెంకటరాములు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల పట్ల గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారించి ప్రతి ఎకరాకు సాగు ,తాగు నీరు అందించాలని అన్నారు. నక్కలగండి డిండి ఎత్తిపోతల పథకం , శ్రీశైలం సొరంగం మార్గం పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.అదేవిదంగా అర్హులైన వారందరికీ ఐదు గ్యారెంటీలను అమలు చేయాలని, రేషన్ కార్డు లేనివారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని ఓడించేందుకు సెక్యులర్ భావాలు కలిగిన కలిసివచ్చేవయ పార్టీలన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి మైనుద్దిన్, తూమ్ బుచ్చిరెడ్డి, ఎస్ .కనకాచారి, ఉప్పునూతల వెంకటయ్య,నూనె రామస్వామి, దీవ సుదర్శన్‌రెడ్డి, నూనె వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



**ప్రభాతవార్త, సూర్యాపేట**
తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ - 475 ఆధ్వర్యంలో నూతన స వత్సర క్యాలెండర్‌ను శుక్రవారం పట్టణంలో కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, డిఐఈవో జానపాటి కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి కృషి చేయాలని, అడ్మిషన్లు పెంచాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ నర్సింహ, లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్య క్ష, కార్యదర్శులు గునగంటి వెంకటేశ్వర్లు, జి. శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్. కృష్ణ, నాయకులు దశరధ వెంకన్న, లక్ష్మయ్య, నరేందర్, రమేష్, వెంకటేశ్వర్లు, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కూడారై ఉత్సవం

**నూతనకల్,12జనవరి,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో శ్రీశ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో సర్పంచ్ కనకటి సునీత వెంకన్న, ఆలయ కమిటి చైర్మన్ కనకటి ల్ల వెంకన్నల ఆధ్వర్యంలో శుక్రవారం కూడారై ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆండాళ్ అమ్మవారికి శ్రీ కృష్ణ పరమాత్ముడికి 108 గంగాళాలతో పాయసాన్ని నివేదించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక విష్ణుసహస్రనామ పారాయణం, తిరుప్పావై, సేవాకాలం నిర్వహించారు. అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించి భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జక్కి పరమేష్, ఉప సర్పంచ్ మన్యం రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దింటి మధు, మన్యం శంకర్, జగిని సోమన్న, శ్రీకాంత్, శ్రావణ్,నగేష్,నరేష్, సైదులు,రమేష్, పురోహితులు హైగ్రీవాచార్యులు ,భక్తులు ,తదితరులు పాల్గొన్నారు.



# నూతన జిల్లాగా ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి



**దేవరకొండ,12జనవరి, ప్రభాతవార్త:**
అభివృద్ధి చెందడానికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ దేవరకొండ ప్రాంతం వెనుకబడిందని జిల్లా ఏర్పాటుకు అన్ని సౌకర్యాలు దేవరకొండకు ఉన్నాయని అందుచేత నూతన జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం టి ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ,జిల్లా అధ్యక్షులు మరపాక నరేందర్ మాదిగలు జిల్లా కలెక్టర్ హరి చందనను కలిసి వినతి పత్రం అందజేశారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేసినందుకు కృతజ్ఞత



**నార్కట్‌పల్లి, జనవరి 12 ప్రభాతవార్త**
గత ఐదు సంవత్సరాలుగా అధికారులతో కలిసి సమన్వయంతో గ్రామాలలోని పలు సమస్యల పరిష్కారానికి కృషి చేసి వివిధ రంగాలలో మండలాన్ని జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చేలా చేసిన మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లకు జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశ ం, ఎంపిపి సైదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిడిఓ యాదయ్య తదితర అధికారులు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న వివిధ గ్రామాల సర్పంచ్‌లను ఉద్దేశించి స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు మాట్లాడుతూ ఈ నెల 31న వీరి పదవీ కాలం ముగియనుండడంతో ఇప్పటివరకు వారు అందించిన సేవలకు కృతజ్ఞతగా వారిని శాలువాలు, పూలమాలలు మరియు మొమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ తమ తమ గ్రామాల సమస్యలను తీర్చడానికి అధికారులు, సిబ్బంది ఇచ్చిన సహాయ సహకారాలకు, అదే విధంగా ప్రభుత్వం నుండి అందిన సహకారానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతోనే మండలంలోని ప్రజల ఇబ్బందులు తొలిగి సమస్యలను పరిష్కరించగలిగామని వారు అన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులను కలిసిన పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి

**చిట్యాల రూరల్, జనవరి 12, ప్రభాతవార్త:**
చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పిఏసిఎస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన ఏనుగు రఘుమారెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డివెంకట్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి శుక్రవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్‌గా ఎన్నికైన రఘుమారెడ్డికి రాష్ట్ర మంత్రులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వెలిమినేడు సహకార సంఘం బలోపేతానికి సహకరించాలని ఆయన రాష్ట్ర మంత్రులను కోరగా సానుకూలంగా స్పందించాలన్నారు. ఈకార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకటరెడ్డి,గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం,పిఏసిఎస్ మాజీ చైర్మన్ పిశాటి భీష్మారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనర్సింహ్మ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి,నాయకులు కొంపెల్లి వెంకట్‌రెడ్డి, చీమల వీరేశం, గంగాపురం భాస్కర్,ఏదుళ్ళ అజిత్‌రెడ్డి, గడ్డం సత్తిరెడ్డి, బోయపల్లి స్వామి, మురాల గోపయ్య, మేడి స్వామి, ఏనుగు పద్మారెడ్డి, అంతటి సత్తయ్య, దేశబోయిన లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# చిట్యాలలో ఉపాధి హామీ పనులు సోషల్ ఆడిట్




**చిట్యాల, జనవరి 12, ప్రభాతవార్త:**
చిట్యాలలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన ఉపాధి హామీ పథకం 14వ సోషల్ ఆడిట్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న డిఆర్‌డిఓ కాళిందిని మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యదర్శి ఉపాధి పనులను ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు పని ప్రదేశాలలో తప్పనిసరిగా పనులు వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పనుల వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పనుల వివరాలలో అవకతవకలు జరిగినట్లయితేఈ పనులకు సంబంధించిన డబ్బులను రికవరీ చేస్తామన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధిహామీ పనులు పట్ల అలసత్వం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

ఈ సామాజిక తనిఖీలో 01 ఏప్రిల్ 2022 నుండి మార్చి 31 2023 వరకు జరిగిన 226 పనులకు సంబందించిన చేసిన ఉపాధి హామీ పనులకు మొత్తంగా ఖర్చుచేసిన 22231680 రూపాయలకు సంబంధించిన వివరాలపై వెల్లడించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఓ కె. నవీన్ కుమార్, అసిస్టెంట్ పిడి వై. యుగేందర్‌రెడ్డి, అంబుడ్స్మన్ ఘోరి, డివిఓ వేణుగోపాల్‌రావు, ఎంపిడిఓ బి.లాజర్, ఏఎం. డివిఓ గౌతమి, ఏపిఓ వి.శ్రీలత, ఏఎస్ఆర్‌పి వి.రాజు, రమణ పాల్గొన్నారు.

# అన్ని దానాలలో కెల్లా రక్తదానం మిన్న

**ఆలేరు ప్రభాతవార్త:**
అన్ని దానాలలో కెల్లా రక్తదానం మిన్న అని ఆలేరు శ్రీరామకృష్ణ విద్యాలయం ప్రిన్సిపాల్ శంకర్ అన్నారు. స్వామి వివేకానంద స్వామి జయంతి వేడుకలు పురస్కరించుకుని, శుక్రవారం శ్రీ రామకృష్ణ విద్యాలయంలో విజన్ వివేకానంద కోచింగ్ సెంటర్ నిర్వాహకులు కమలాకర్ రక్తదానం చేశారు. అనంతరం రక్తదాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద స్ఫూర్తిగా తీసుకొని, యువకులు ఆదర్శంగా నిలవాలని సూచించారు.

# అభివృద్ధి పనులను సమీక్షించిన జిల్లా కలెక్టర్



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

నల్గొండ పట్టణంలో అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పరిశీలించారు. శుక్రవారం నల్గొండపట్టణంలో జిల్లా కలెక్టర్ పర్యటించి పట్టణంలో నిర్మించిన ఐ.టి.టవర్, పట్టణంలో ఏర్పాటుచేసిన జంక్షన్ లు, ప్రతిపాదిత ఫుడ్ బజార్, సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్, బీట్ మార్కెట్ వద్ద రైతు బజార్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బీట్ మార్కెట్ వద్ద ప్రస్తుతం ఉన్న రైతు బజార్‌ను సందర్శించి కూరగాయల రైతులతో కలెక్టర్ మాట్లాడారు. మేకల అభినవ్ ఇండోర్, అవుట్ డోర్ స్టేడియంను సందర్శించారు. ఇండోర్ స్టేడియంలో స్విమ్మింగ్ పూల్‌లో చిన్నచిన్న రిపేర్‌లు పూర్తి చేయాలని ఆదేశించారు. వివేకానంద జయంతి సందర్భంగా ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి తైక్వాండో, బ్యాడ్మింటన్, అవుట్ డోర్ స్టేడియంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

### కౌంటింగ్ సెంటర్ పరిశీలన ...

అనంతరం తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లిలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థలో రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతిపాదిత కౌంటింగ్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు, సూర్యాపేట జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజక వర్గాలు నల్గొండ పార్లమెంట్ పరిధిలోని రానున్నట్లు అందుకు అనుగుణంగా స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ రూంలు ఏర్పాటుకు తగినచర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, అర్.డి.ఓ.రవి, పంచాయతీ రాజ్ ఎస్.ఈ.తిరుపతయ్య, ఈఈభూమన్న, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ డి.ఈ.లు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ఆన్‌లైన్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన శ్రీనివాస్‌రెడ్డి



దేవరకొండ,12జనవరి, ప్రభాతవార్త:

ప్రజా పాలన ఆన్‌లైన్ ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఎటువంటి తప్పులు లేకుండా వేగం పెంచాలని, హైద్రాబాద్ రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకటయ్యను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ సెంటర్‌ను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంతి, సిబ్బంది ఉన్నారు.

# అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి ; జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

వరంగల్-ఖమ్మం-నల్లగొండ:

పట్టభద్రుల నియోజకవర్గంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని తన చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంకు 01-11-2023 కంటే ముందు (3) సంవత్సరాలకు డిగ్రీ ఉత్తీర్ణత చెందినవారు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. లోకల్ ప్రాంతంలో నివాసితులై ఉండాలన్నారు. గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంకు సంబంధించి ప్రతి ఎన్నికకు నూతన ఓటర్ జాబితా తయారు చేస్తాం కనుక, ఇంతకు ముందు కూడా ఓటరుగా ఓటు వేసిన వారు కూడా తప్పనిసరిగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ దరఖాస్తులను ఫిబ్రవరి 6వ తేదీ వరకు స్వీకరించి, ఫిబ్రవరి 24వ తేదీ నాడు ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేస్తామని ఆమె తెలిపారు. అదేవిధంగా ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉన్నట్లయితే ఫిబ్రవరి 24వ తేదీ నుండి మార్చి 14వ తేదీ వరకు స్వీకరిస్తామని ఆమె తెలిపారు. మార్చి 29 వరకు పరిశీలించి ఏప్రిల్ 4వ తేదీనాడు తుది జాబితా విడుదల చేస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ 2024లో భాగంగా ఓటరుగా నమోదు చేసుకునేవారు 01-01-2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు జనవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈనెల 20, 21 తేదీలలో అన్నిపోలింగ్ బూత్‌లలో ఓటర్ నమోదు స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు, బిఎల్ఓ లు పోలింగ్ బూత్‌ల్లో అందుబాటులో ఉంటారని, అర్హులైన ఓటర్‌లు ఓటర్ జాబితాలో ఓటర్‌గా నమోదుకు, మార్పులు, చేర్పులకు నిర్ణీత దరఖాస్తు ఫారంల్లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 8వ తేదీన తుది జాబితా విడుదల చేశామని ఆమె వివరించారు. పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలు ప్రచార సామాగ్రి, వాహనాలు, మొదలగు వస్తువుల యొక్కరేట్స్‌కు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశంలో ఆమోదించడం జరిగింది అని ఆమె ప్రకటించారు. ఈసమావేశంలో శంకర్ నాయక్ (అనీనిణ్బుబబ), గుమ్మల మోహన్‌రెడ్డి, బక్క పిచ్చయ్య, ఒంటేపాక యాదగిరి, పోతేపాక లింగస్వామి, మహమ్మద్ అహ్మద్ మాలిక్, పి. నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దొంగ అరెస్టు బైక్ స్వాదీనం



హాలియా, జనవరి 12, ప్రభాతవార్త:

హాలియా అర్టీసీ బస్టాండ్ వద్ద చోరీకి గురైన బైక్‌ను స్వాదీనం చేసుకోవడంతో పాటు దొంగను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఏఎస్ఐ బావుసింగ్ శుక్రవారం తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్ ఓల్డ్ బోయినపల్లికి చెందిన గన్నెరు రాజశేఖర్, హోండా షైన్ మోటార్ సైకిల్ నె ంబర్ టీఎస్ 05జీబీ 8455 గల తన సొంత వాహనంపై హాలియాకు వచ్చాడు. బస్టాండ్ వద్ద బైక్ పార్కింగ్ చేసి పని ముగించుకొని కాసేపటికి వచ్చి చూడగా పార్క్ చేసిన బైక్ కనిపించడం లేదని రాజశేఖర్ ఈ నెల 10న హాలియా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది. శుక్రవారం అలీనగర్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా పెద్దవూర మండలం కుంకుడుచెట్టుతండా నుంచి నల్లగొండకు బైక్‌పై వెళుతున్న రమావత్ రవిని అనుమాన స్పదంగా కనిపించడంతో అయన్ని అపి విచారించగా ఈ నెల 10న హాలియా బస్టాండ్ వద్ద బైక్ చోరీ చేసిన విషయం ఒప్పుకొని నేరం అంగీకరించినట్లు ఏఎస్ఐ తెలిపారు. కుంకుడుచెట్టుతండాకు చెందిన రమావత్ రవి గత కొంత కాలంగా హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. అప్పుడప్పుడు దొంగతనం చేసేందుకు తన ఊరికి వచ్చి చుట్టుపక్కల గ్రామాల్లో దొంగతనం చేసి తిరిగి హైదరాబాద్‌కు వెళ్లడం జరుగుతుందని రవి నేరం ఒప్పుకున్నాడు. గతంలో ఇతనిపై 18 అస్తిసంబంధమైన కేసులు ఉన్నాయని పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినట్లు రవి ఒప్పుకున్నట్లు అయన తెలిపారు. రెండు రోజుల టైం లోనే దొంగను పట్టుకొని కోర్టుకు రిమాండ్ చేసినందుకు మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, సీఐ గాంధీనాయక్‌లు ఏఎస్ఐ బావుసింగ్‌తో పాటు పోలీస్ సిబ్బంది శ్రవణ్, సైదానాయక్, రాజశేఖర్, మునినాయక్‌లను అభినందించారు.

# వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలి



## వ్యకాస నేత ధనుంజయ నాయుడు

పెన్‌పహాడ్,12జనవరి, ప్రభాతవార్త:

కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల పట్ల మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పట్ల నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తోందని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆరోపించారు. సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక డిప్యూటి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో ఉపాధిహామి పథకానికి చట్టబద్దత వచ్చిందని, కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం ఉపాధిహామి చట్టానికి సరైన నిధులు కేటాయించక నీర్వర్యం చేస్తున్నారని, , పూర్తిగా ఎత్తివేసే పరిస్థితి తీసుకువచ్చారన్నారు. దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ పథకంలో పనిచేసేవారికి పెండింగ్ బిల్లులు ఇవ్వకపోగా, ఉపాధికూలీ ఆధార్ అనుసంధానం చేసుకోవాలని షరతులు పెట్టడం సరైన పద్ధతి కాదని , వెంటనే విరమించుకోవాలన్నారు. ఇది కార్పోరేట్ ప్రభుత్వం తప్ప పేదల ప్రభుత్వం కాదని మండిపడ్డారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు పాతాళానికి తొక్కాలని, అందుకు సమయాత్తం కావాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరు గ్యారెంటీలను సక్రమంగా అమలు పరచాలని డిమాండ్ చేశారు. దళిత గిరిజనులకు, పేదలకు గతంలో ఇచ్చిన భూములను వారు తరతరాలుగా సాగు చేసుకుంటున్నారని , వాటిని పట్టాలుగా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.భరత్, పి.వివేక్, చిత్రం సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్స్ లేని గుర్తు తెలియని 8 బైక్‌లను పోలీసులు స్వాదీనం

హాలియా, జనవరి 12, ప్రభాతవార్త:

నెంబర్ ప్లేట్ లేకుండా హాలియాలో పలు చోట్ల పార్కింగ్ చేసిన మోటార్ బైక్‌లను స్వాదీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఏఎస్ఐ బావుసింగ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన విలేకరులతో మాట్లాడుతూ హాలియాలో ఉదయం పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పలు చోట్ల నెంబర్ ప్లేట్లు లేని గుర్తు తెలియని ద్విచక్రవాహనాలు పార్క్ చేసినట్లు సమాచారం రావడంతో వెంటనే నెంబర్ ప్లేట్లు లేని గుర్తు తెలియని ద్విచక్ర వాహనాలను గుర్తించి 8 బైక్‌లను స్వాదీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో పాటు 102 సీఅర్‌పీసీ నెంబర్ కింద కేసు నమోదు చేసి



విచారణ చేపట్టినట్లు ఏఎస్ఐ బావుసింగ్ తెలిపారు. అయన వెంట శ్రవణ్, సైదానాయక్, శేఖర్, మునినాయక్ తదితరులు ఉన్నారు.

# అలిశెట్టి ప్రభాకర్‌కు నివాళులు

మోత్కూర్ ప్రభాతవార్త:

భారతదేశ విప్లవ చరిత్రకు చెరిగిపోని అధ్యయనాన్ని ఇచ్చిన విప్లవ కవి అలిశెట్టి ప్రభాకర్ అని తెలుగు భాషా చైతన్య సమతి కార్య నిర్వాహక అధ్యక్షుడు కోమటి మత్స్యగిరి అన్నారు. శుక్రవారం అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి సందర్భంగా శాఖ గ్రంధాలయంలో అలిశెట్టి ప్రభాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరనఇపంచారు. కష్టాలు, కన్నీళ్లను సిరాగా నింపుకొని దోపిడీ దారుల గుండెల్లో విప్లవ కవిత్వాన్ని బాకులా దింపిన కవిత్వం అలిశెట్టి సొంతం అన్నారు. ఈ కార్యక్రమంలో అలిశెట్టి ప్రభాకర్ అబిమానులు బయ్యని రాజు, సజ్జనం మనోహర్, చిలకమర్రీ బాబు చారి, కోమటి జనార్ధన్, సజ్జనం నాగేందర్, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీట ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, జనవరి 12 (ప్రభాతవార్త)*

ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వలన భూగర్భ జలాలు అడుగంటి గ్రామాల్లో రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి నెలకొనే పరిస్థితి ఉందని, వాటిని అధిగమించేందుకు మిషన్‌భగీరథ,గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్, ఆయా శాఖల ఇంజనీరింగ్ విభాగం అధికారులు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో పాటు పలువురు ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలతో పాటు, పట్టణంలోని పలు వార్డుల్లో శుద్ధి చేసిన జలాలను అందించేందుకు కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన మిషన్ భగీరథ పథకం ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోయిందన్నారు. దీంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందన్నారు. సమస్యను అధిగమించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు కార్యాచరణను రూపొందించాలన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని, గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి అవసరాల



కోసం రైతులు విపరీతంగా వేసిన బోర్ల వల్ల భూగర్భ జలాలు అడుగంటి సమస్య తీవ్రరూపం దాల్చే పరిస్థితి ఉందన్నారు. ఇకపై ప్రతి నెల మొదటివారంలో తాగునీటి సమస్యపై సమీక్ష సమావేశం నిర్వహించుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ మధుబాబు, పర్యవేక్షక ఇంజనీర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, డిఈ సాయిలక్ష్మి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, సారెడ్డి శంకర్‌రెడ్డి, దామరచర్ల సర్పంచ్ బంటు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

*మిర్యాలగూడ, జనవరి 12 (ప్రభాతవార్త)*



సంక్రాంతి పర్వదినం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ముగ్గుల మెహందీ పోటీలు నిర్వహించారు. అందమైన రంగవళ్ళులతో విద్యార్థులు తమ సృజనాత్మకత చాటుకున్నారు. అనంతరం విజేతలకు ఆర్ట్అండ్‌క్రాఫ్ట్ నిపుణురాలు సందీపారెడ్డి, కళాశాల డైరెక్టర్ షహలాబూతుల్, ప్రిన్సిపల్ వాణీలతో కలిసి కళాశాల చైర్మన్ ఎండి మహమూద్‌అలీ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పండుగలు కలిసికట్టుగా వేడుకగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పూజ, మణి, చందన, యాస్మిన్, భవాని, రమాదేవి, అస్మా, విప్లవ, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి చేరువలో డాటా ఎంట్రీ పనులు

## -మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి

*మిర్యాలగూడ రూరల్, జనవరి 12 (ప్రభాతవార్త)*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం ఆరు గ్యారెంటీ స్కీముల అమలులో భాగంగా గత నెల 28 నుండి ఈనెల 6 వరకు ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామసభలలో లబ్దిదారులు స్వీకరించిన దరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రక్రియ చివరి దశకు చేరుకుందని మిర్యాలగూడ ఎంపిడిఒ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా పథకాల కింద మండలంలోని 46 గ్రామపంచాయతీలలో 23,378 దరఖాస్తులను స్వీకరించగా వాటిలో 23,176 దరఖాస్తులను డాటా ఎంట్రీ చేయించినట్లు ఆమె తెలిపారు. మిగిలిన 202 దరఖాస్తు డాటా ఎంట్రీని త్వరలో పూర్తి చేసి నూరుశాతం లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. మండల ప్రత్యేకాధికారి జూ లకంటి వెంకట్‌రెడ్డి స్వీయ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమ విజయవంతానికి సహకరించిన మండలంలోని ఐదు బృందాల లీడర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఆపరేటర్లను అభినందించారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

*మిర్యాలగూడ రూరల్, జనవరి 12 (ప్రభాతవార్త)*



క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని మిర్యాలగూడ ఎల్ఐసి ఆఫీసర్ రమావత్ భద్రునాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని వాసవినగర్‌కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా భగత్‌సింగ్‌క్లబ్ అధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మద్దినేని వెంకట్, సెక్రటరీ బొమ్మనబోయిన సైదులు, క్రీడాకారులు కాశీయాదవ్, సైదులు, టెండూల్కర్, రంగారెడ్డి, బొద్దు బంగారుయాదవ్, నాగరాజ్, వెంకన్న, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వాముల అధ్వర్యంలో..

# ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు పుస్తకాలతో తులాభారం

*మిర్యాలగూడ, జనవరి 12 (ప్రభాతవార్త)*



మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీకి చెందిన పులిమేడు ఆశ్రమం ప్రధాన గురుస్వామి దేశిడి శేఖర్‌రెడ్డి అధ్వర్యంలో శుక్రవారం అయ్యప్ప దేవాలయంలో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు నోట్‌పుస్తకాలతో తులాభారం నిర్వహించారు. కౌన్సిలర్ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించి నిరుపేద మధ్యతరగతి కుటుంబాలలోని ఆడపడుచులకు కళ్యాణ శుభమస్తు కిట్లను, ముస్లింలకు షాదీముబారక్ కిట్లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గోదాల జానకిరామ్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధ్వర్యంలో ముగ్గుల పోటీలు

*మిర్యాలగూడ, జనవరి 12 (ప్రభాతవార్త)*



మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డ 30,31 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు మహిళలు అధికసంఖ్యలో పాల్గొని రంగురంగులతో ముగ్గులు వేశారు. ఈ పోటీలను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సతీమణి బత్తుల మాధవి, 31వ వార్డు కౌన్సిలర్ చిలుకూరి సక్కుబాయమ్మ, 29వ వార్డు కౌన్సిలర్ ఎస్‌కె జావిద్‌లు సందర్శించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం మాధవిని కాలనీవాసులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదర్శయూత్ క్లబ్ అధ్యక్షులు నర్సింగ్ బలరాంకృష్ణ, బాదం గణేష్, కట్ట నాగరాజు, పసుపులేటి శేఖర్, ఇమ్రాన్, రంజిత్, కంచర్ల కిరణ్, దేవులపల్లి అఖిల్, శ్రీను, నాగరాజు, మహిళా నాయకురాలు బత్తిని సోమిదేవి, సుజాత, మహబూబ్‌బీ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## ఎఐఎఫ్‌డిఎస్ జిల్లా అధ్యక్షులు కాశి

*మిర్యాలగూడ, జనవరి 12 (ప్రభాతవార్త)*




రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎఐఎఫ్‌డిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోతుగంటి కాశి, వస్కుల భరత్‌లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కమిటి అధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై దృష్టి సారించి ఫీజుబకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. సంక్షేమ హాస్టళ్ల మెస్ బిల్లులు, కాస్మొటిక్ బకాయిలు విడుదల చేయడంతో పాటు గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలన్నారు. యూనివర్సిటీల అభివృద్ధి కొరకు యూనివర్సిటీ గ్రాంట్ మంజూరు చేసి బలోపేతం చేయాలని కోరారు. అదే విధంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్, సుజంధర్, ఇమ్మానియేల్, సందీప్, శంకర్,అఖి, శివాజీ, సందీప్, సాయి,శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

*త్రిపురారం,12జనవరి, (ప్రభాతవార్త):*

ప్రపంచంలో సగభాగంపైన మేమున్నామంటూ సగర్వంగా చెప్పుకునే మహిళలు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని , అన్ని రంగాలలో ముందుండాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఆర్.శంకర్ అన్నారు. శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్థానికంగా ఏర్పాటు చేసిన మహిళా సాధికారిత కార్యక్రమంలో భాగంగా బాలింతలు, గర్భిణీలు,కిశోర బాలికలకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలందరూ విధిగా అంగన్వాడీ కేంద్రాలలో తమ పేరు నమోదు చేసుకుని వారందించే పోషకాహారంతో పాటు స్థానిక ఏఎన్ఎం ఆశా వర్కర్ల వద్ద ఐరన్, బి కాంప్లెక్ తదితర మందులు ఎప్పటికప్పుడు విని యోగించుకోవాలన్నారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి అవసరమైన వైద్య సేవలు,వైద్యుల సలహాలు తీసుకోవాలని, వైద్యుల పర్యవేక్షణలో ప్రభుత్వ ఆసు పత్రి లోనే సాధారణ ప్రసవానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార కర్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎస్.కె.ఫరీదాబేగం, కె.నాగమణి, విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు ఉన్నారు.



## మహా సిమెంట్‌లో ప్రమాదం, కార్మికుడి మృతి

*మేళ్లచెరువు జనవరి 12 ప్రభాతవార్త*



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ పరిశ్రమ 4వ యూనిట్‌లో శుక్రవారం జరిగిన ప్రమాదంలో బీహార్‌కు చెందిన కార్మికుడు హరినారాయణ్‌సింగ్ (48) మృతి చెందాడు. క్రేన్‌తో ఐరన్‌బీం స్థంభాన్ని పైకి లేపుతున్న సమయంలో క్రేన్ తాడు తెగిపోయి ఐరన్‌బీం హరినారాయణ్‌సింగ్‌పై పడటంతో మృతి చెందాడు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*చింతలపాలెం జనవరి 12 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన విషాదసంఘటన మండలపరిధిలోని గుడిమలా ౭పురం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుడిమల్కాపురం గ్రామానికి చెందిన బండారు రామకృష్ణ (34) తన స్నేహితునితో కలిసి తన సొంతపనిపై దొండపాడు వెళ్లి గుడిమల్కాపురం తిరిగి వస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో ఆగి ఉన్న మరో ద్విచక్ర వాహనంను ఢీకొని కింద పడ్డాడు. దీంతో తలకు బలమైన గాయం కావడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. రామకృష్ణ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*

నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, నేతాజీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ, యువజన మండలి సభ్యులు బూడిద శేఖర్, చిత్తర్ల అనిల్, గుండెగాని కిరణ్, పైళ్ల మహేష్, దిగగోజు భరత్, కొల అఖిల్, చెరుకు శివాజీ, గుండెగాని వినయ్, కందడి మధు, ఎలిమినేటి సాయి, బండారు వంశీ, ఎండి,అడ్డు, ఉగ్గే ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట మండలంలో బస్సులు పునరుద్ధరించాలని వినతి

*రాజాపేట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట డిపో మేనేజర్‌ని సీఐ కంట్రోలర్‌ని శుక్రవారం కలిసి మండలంఓలని అన్ని గ్రామాలకు కలిపే విధంగా ముఖ్యంగా రాజాపేట నుండి ఆలేరుకు మినీ బస్సు ను పారుపల్లి బొందుగుల సోమరం లక్ష్మక్క పల్లి నుండి ఉదయం మూడు ట్రిప్పులు సాయంత్రం మూడు టిప్పులు, మధ్యాహ్నం నమిల దూది వెంకటాపురం, రాజానగరం మీదుగా(గుట్ట రాజాపేట) రూటు నడిపిస్తున్న మాదిరిగా నడిపించాల్సిందిగా ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య చొరవతో వినతిపత్రంను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఎంపీటీసీలు ఎర్రోళ్ల స్వరూప, బాబు, పారుపల్లి మాజీ సర్పంచ్, గౌర బక్కయ్య, రైతు విభాగం అధ్యక్షుడు చిమ్మి సత్యనారాయణ, కాంటెసస్ట ఎంపీటీసీ బస్వరాజ్ గౌడ్, నాయకులు కేదార్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ తదతరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షింతల వితరణ

*మఠంపల్లి జనవరి 12 ప్రభాతవార్త*



రామజన్మభూమి క్షేత్రతీర్థ ట్రస్ట్ మఠంపల్లి శాఖ ఆధ్వర్యంలో శు క్రవారం మండలకేంద్రంలోని ఇంటింటికి అయోధ్య శ్రీరామచంద్రమూర్తి అక్షింతల పంపిణీ కార్యక్ర మం కన్నుల పండువగా జరిగింది. 10గ్రూప్‌లుగా ఏర్పడి ప్రతి ఇంటికి అక్షింతలు అందజేశారు. అనంతరం వేణుగోపాలసా ్వమి ఆలయంలో ప్రత్యేక పూజా కార్య క్రమాలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గామపెద్దలు, హిందుసంఘాల నాయకులు, కులసంఘాల నాయకులు, వినాయకచవితి ఉత్సవకమిటీలు, ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి, భజరంగ్‌దళ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం లెక్కింపు

*మఠంపల్లి జనవరి 12 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి హుండీ ఆదాయం శు క్రవారం లెక్కించారు. హుండీ లెక్కింపు కార్యక్రమానికి దేవాదాయశాఖ సహాయ కమీషనర్ కె.మహేందర్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి పివి.చలపతి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ది.27.9.2023నుండి 11.1.2024 వరకు105 రోజులకుగాను ప్రధాన హుండీ ద్వారా రూ.15 లక్షలు 55వేలు, అన్నదానం హుండీ ద్వారా రూ.99వేల 920లు, రెండు హుండీల ద్వారా రూ.16 లక్షల54వేల 920లు భక్తులు హుండీలద్వారా కానుకల రూపంలో స్వామివారికి సమర్పించినట్లు ఆలయఅనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, పాలక మండలి సభ్యులు కంబాల రామయ్య, ఏసిరెడ్డి కామేశ్వరమ్మ, గోలి శ్రీనివాస్, చల్లా ప్రకాశ్, శ్రీసాయి సేవా సంఘం సభ్యులు హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

## మట్టపల్లిలో ఘనంగా కూడార్సై ఉత్సవాలు

*మఠంపల్లి జనవరి 12 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీగోదాదేవి అమ్మవారికి తిరుప్పావైసేవాకాలం, ప్రత్యేక పూజ కార ్యక్రమాలు అర్చకులు కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం అర్చకులు బదరీనారాయణాచార్యులు, నృసంహాచార్యులు ఆధ్వర్యంలో కూడార్సై ఉత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, పెద్ద సంఖ్యలో

# సూర్యాపేట వార్త

## బాలకార్మికులకు విముక్తి: 11మంది యాజమానులపై కేసులు

### -మిర్యాలగూడ డిఎస్‌పి పి.వెంకటగిరి

*మిర్యాలగూడ క్రైం, జనవరి 12 ప్రభాతవార్త*



జిల్లా ఎస్‌పి అదేశాల మేరకు బాలకార్మికుల నిర్మూలణే లక్ష్యంగా ఈనెల 31 వరకు అపరేషన్‌స్మైల్ కార్యక్రమం కింద తనిఖీ చేస్తున్నట్లు మిర్యాలగూడ డిఎస్‌పి పి.వెంకటగిరి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు పను లు చేయిస్తున్న పలువురు దుకాణదారులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం అపరేషన్ స్మైల ్‌లో భాగంగా కార్మికశాఖ అధికారులు, పోలీసులు సంయుక్త తనిఖీలు చేపట్టి పలు ఇటుకబట్టీలు, రైస్‌మిల్లులు, మెకానిక్‌షాపులతో పాటు బంగారు దుకాణాలలో తనిఖీలు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో 11మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి 15మంది బాలకార్మికులకు విముక్తి కల్పించినట్లు తెలిపారు. 18 ఏళ్ల లోపు బాలబాలికలను పనిలో కుదుర్చుకున్న వారిపై బాలకార్మికుల నిర్మూలన చట్టం కింద శిక్షార్హులని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్‌ఐ శోభన్‌బాబు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## శిశు విక్రయాలను సహించేది లేదు

### - ఎస్‌ఐ సురేష్



తిరుమలగిరి సాగర్, జనవరి 12, ప్రభాతవార్తః శిశు విక్రయాలను సహించేది లేదని తిరుమలగిరి సాగర్ ఎస్‌ఐ సురేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రంగుండ్ల గ్రామానికి చెందిన అంగోతు సేవ జ్యోతి దంపతులకు ఒక బాబు, ఇద్దరు పాపల సంతానం కలగగా మూడవ సారి సంతానంగా మూడు నెలల క్రితం నల్లగొండ ప్రభుత్వ అస్పత్రి నందు ప్రసవించిది. పుట్టిన వెంటనే అడ పిల్లని అదే ప్రభుత్వ అస్పత్రిలో స్వీపర్‌గా పని చేస్తున్న కనగల్ మండలం కురంపల్లి గ్రామానికి చెందిన ఈసం వరమ్మ అనే మహిళ పిల్లలు లేనటువంటి నాంపల్లి మండలం వసునూరి గ్రామానికి చెందిన బత్తుల సైదులు కవిత అనే దంపతులకు లక్షా 55 వేల రూపాయలకు అమ్ముకున్నారు. ఇట్టి విషయం రంగుండ్ల అంగన్‌వాడీ కేంద్రం టీచర్ ద్వారా సమాచారం తెలుసుకొని చైల్డ్ వెల్ఫేర్ అఫీస్‌కు ఫిర్యాదు చేయగా తిరుమలగిరి సాగర్ సబ్ ఇన్‌స్పెక్టర్ వి. సురేష్ కేసు నమోదు చేసి పాపని చైల్డ్ వెల్ఫేర్‌కి అప్పగించి పాపను అమ్ముకున్న వారిని, కొన్న వారిని, మధ్య వర్తిని మొత్తం ఐదుగురిని అరెస్టు చేసి శుక్రవారం కోర్టుకు పంపించారు. ఎవరైనా పిల్లలను అమ్ముకోవడం కానీ, కొనడం కానీ, మధ్య వర్తిగా ఉన్నవారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అప్పులపాలై యువకుని ఆత్మహత్య

*మేళ్లచెరువు జనవరి 12 ప్రభాతవార్త*

స్థానిక సువర్ణ సిమెంట్ పరిశ్రమలో జూనియర్ కెమిస్ట్రీగా పనిచేస్తున్న ఒంటెద్దు అశోక్‌రెడ్డి (33) ఆన్‌లైన్ బెట్టింగ్ ్సకు అలవాటుపడి బానిసగా మారి అప్పులపాలై పరిశ్రమలో గల తన క్వార్టర్స్‌లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందాడు. తన భార్య, కూతురును ఒకరోజు ముందే నేరేడుచర్ల మండలం కందులవారిగూడెం గ్రామంలో భార్యను తలిదద్రుల ఇంటికి పంపించాడు. తను ఒక్కడే ఇంటికి చేరి ఆత్మహత్య చేసుకునా ్నడు. శుక్రవారం తండ్రి మట్టారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

స్థానిక పురపాలక కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా విద్యార్థులు గాలిపటలతో రంగవల్లి కలతో గొబ్బెమ్మలలో బోగి మంటలతో ఆడుతూ పాడుతూ సంప్రదాయాలకు అనుగుణంగా దుస్తులు ధరించి ఆటపాటలతో ఎంతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు విద్యార్థులకు తరగతుల వారిగా సంక్రాంతి ముగ్గులు వేసిన వారికి బహుమతులు అందించారు. సంస్కృతి సంప్రదాయాలను ఉట్టిపడేస్తూ సామాజిక విలువలను కాపాడుతూ మన పండుగలను జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథం, మేనేజర్ వంగూరి స్వాతి భాను, పాపా, నవీన్, సంధ్యారాణి,



లావణ్య, లలిత, స్వాతి, ప్రియాంక, లత, అర్చన, గీతాంజలి, సరిత, మమత, రాజమణి, అనిత, బద్రీ, స్వామికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ప్రపంచ స్ఫూర్తి ప్రదాత లేవండి, మేల్కొనండి, లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి అని భావి తరాల యువతకు దిశా నిర్దేశం చేసిన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శివాజీ యూత్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నోముల సిద్ధి నర్సిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి సహకారంతో సంక్రాంతి పండుగ 14, 15, 16 తేదీలలో నిర్వహించే గ్రామీణ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ చేతుల మీదుగా కరపత్రికల ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, రంగ శ్రీను, శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోరే మల్లేశం, ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, మజ్జిగ బీరయ్యా, వంగ శ్రీనివాస్, యాస గోవర్దన్ రెడ్డి, పాంజాల మధు, జెన్నైకోడే మురళి, శాంతి, కానుకుంట్ల మహేష్, మాంద్రా మహేందర్, ధీగోజు సురేంద్ర చారి, రాగటి సత్యనారాయణ, కోరే అశోక్, యాస శ్రీకాంత్, మజ్జిగ శ్రీశైలం, చేపూరి సాయి, మురారిశెట్టి సందీప్, నాతి వినయ్, లొడి మణికంఠ, కోరే దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాహకులకు రఘునాథపురం ఆర్యవైశ్యుల సత్కారం

రాజాపేట ప్రభాతవార్త:

ఈనెల 16వ తేదీన యాదగిరిగుట్టలో నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభినందన సన్మాన కార్యక్రమం నిర్వాహకులను రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం చేనేత శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. మొదటగా శ్రీ వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం కార్యక్రమ వివరాలు తెలిపారు. బీర్ల ఐలయ్య అభినందన సన్మాన కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి తెలంగాణ ఆర్యవైశ్య మహిళా విభాగం కోశాధికారి కల్వ సుజాత ముఖ్యఅతిథిగా తెలిపారు. బీర్ల ఐలయ్యను శాలువలు పూలమాలలతో సత్కరించవద్దని ఆయన కోరినట్లు పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందించాలని కోరినట్లు చెప్పారు. ఈ ఐదు సంవత్సరాల పటు కొనసాగే ఈ కార్యక్రమానికి ఆలేరు నియోజకవర్గ ఆర్యవైశ్య అభినందన సన్మాన కార్యక్రమ సభ నుండే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శ్రీకారం చూడుతున్నట్లు, అందుకు సంతోషంగా ఉందని



నిర్వాహకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకులు చందా సాయిబాబా చిన్న కందుకూరు, కొకల రవి పెద్ద కందుకూరు, యాదగిరి గుట్ట, పులిగిళ్ళ శివ నాగేందర్, నువ్వుల రమేష్, తడ్క వెంకటేష్, బెజగం శివ కుమార్, రాజాపేట ఉపసర్పంచ్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజగం రాజేశ్వర్, ఆత్మకూరు జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్త తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు రాజాపేటలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

# ప్రపంచ దేశాలకు ఆదర్శం స్వామి వివేకానందుని జీవితం

రాజాపేట ప్రభాతవార్త:

స్వామి వివేకానందుని జీవితం ప్రపంచ దేశాలకు మానవాళికి ఆదర్శమని పలువురు కొనియాడారు. శుక్రవారం రాజాపేట మండల కేంద్రంలో నేస్తం యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని 162వ జయంతి ఉత్సవాలను, యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. నిత్య చైతన్య స్ఫూర్తిదాత ప్రపంచ యువత కలల సాకారానికి స్వామి వివేకానందుడు ప్రేరణ మంత్రం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి అభినందించారు. వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి పొట్లూరి ప్రణవి, రెండవ బహుమతి కుతాటి మనీషా, చిత్రలేఖనం మొదటి బహుమతి ఇంజ అఖిల, రెండవ బహుమతి దుబ్బాసి హేమంత్, కళాశాల స్థాయి వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి తరిగొప్పుల స్వాతి, రెండవ బహుమతి బుగ్గ భార్గవిలకు బహుమతులు అందజేశారు. నేస్తం ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు నరోత్తం రెడ్డిలతో పాటు ఈ కార్యక్రమంలో సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం,



ఎంపీటీసీ దాచేపల్లి రాజు, సోమసాని సురేందర్, బల్ల దామోదర్, బీర్ల సుదర్శన్, బూరుగు మహేందర్ రెడ్డి, నమిల బాలకృష్ణ, బొద్దుల లావణ్య, నరేష్, విగ్రహదాతలు, అఖిల పక్ష నాయకులు ఊట్కూరి అశోక్ గౌడ్, నమిల మహేందర్ గౌడ్, నమిల కేదారి, అంకతి భాస్కర్, పుల్లూరి శ్రీనివాసులు, బెడిద వీరేశం, దాచేపల్లి శ్రీనివాసులు, ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాజాపేట ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగ సందర్భంగా దొంగతనాలు ఎక్కువ జరిగే అవకాశాలుంటాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాజాపేట ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాజాపేటలో మండలంలో ప్రత్యేక వాహనం ద్వారా మైక్‌లో ప్రజలకు తగు సూచనలు అందజేశారు. పలు కూడళ్ల వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఊరికి వెళ్లే సమయంలో విలువైన వస్తువులు, నగలు, నగదు పెట్టకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని, తలుపులు సెంటర్ లాక్ వేసుకోవాలని, ఇంట్లో మనుషులు ఉన్నట్లుగానే తగు చర్యలు చేపట్టాలని, తప్పని పరిస్థితుల్లో ఇంటికి తాళం వేసి వెళ్లేవారు ఇరుగుపొరుగు వారికి పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, వాకిట్లో ముగ్గులు వేసే సమయంలో ఆభరణాలు ధరిస్తే జాగ్రత్తలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైతే 100 నెంబర్‌కు వెంటనే డయల్ చేయాలని తెలుపుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. యాదగిరిగుట్ట ఏసీపీ శివరాంరెడ్డి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట రూరల్ సిఐ సురేందర్ రెడ్డి, పర్యవేక్షణలో రాజాపేట ఎస్సై సుధాకర్ రెడ్డి బృందంతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## యాదాద్రి భువనగిరి వార్త

## మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలి

కొండమల్లేపల్లి 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ నాలుగవ సెంటర్‌లో శుక్రవారం మహిళా సాధికారత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు, కిషోర బాలికలు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పట్టణ నాలుగవ సెంటర్ అంగన్‌వాడీ టీచర్ బూడిద జ్యోతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆడ మగ తేడా లేకుండా సమానంగా మహిళలను చూడాలని బాల్య వివాహాలు లేకుండా చూడాలని రక్తహీనత గురించి అన్ని అంశాలలో స్త్రీలు స్వతంత్రంగా రాణించాలని అన్నారు. మహిళలకు ఉపాధి విద్య మరియు ఆర్థిక అభివృద్ధికి మహిళా సాధికారత సమాన అవకాశాలను కల్పిస్తున్నాయని విద్యావంతులైన స్త్రీలు జీవితంలో చక్కటి అవగాహనతో నిర్ణయాలు తీసుకోగలుగుతారని అన్నారు. మహిళలను సాధికారత కల్పించడంలో విద్య ప్రాథమిక పాత్ర పోషిస్తుందని భారత ప్రభుత్వం బేటి బచావో బేటి పడావో ఉజ్వల పథకం మహిళ శక్తి కేంద్రం మహిళలకు సాధికారత కల్పించే వివిధ పథకాలు ప్రారంభించిందని ఆమె తెలిపారు. గిరిజన నేపథ్యంలో నుండి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి పీఠాన్ని అధిష్టించి ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకత్వం వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా హసీనా బేగం, పూజ, సిరి, జ్ఞానేశ్వరి, రాధిక, పార్వతమ్మ, వసంత, శ్రీవాణి, లక్ష్మమ్మ, హీన, పర్విన్, జ్యోతి, లక్ష్మి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆడ పిల్లే ఇంటికి మహాలక్ష్మి: సర్పంచ్ నగేష్

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి అని సర్పంచ్ జన్నాయికోడే నగేష్ అన్నారు. ఆత్మకూరు ఇందిరా నగర్ మొదటి అంగన్వాడీ కేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భేటీ బచావో భేటీ పడావో అవగాహన సదస్సులో ఆడ పిల్లల తల్లుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆడ పిల్లల తల్లులను సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నగేష్ మాట్లాడుతూ.. సృష్టికి మూలం ఆడ పిల్ల, ఆడ పిల్లతోనే ఇంటికి మహాలక్ష్మి, ఆడ పిల్లలు ఎందులోనూ తక్కువ కాదు, ఆడ పిల్లలను చిన్న చూపు చూడొద్దు అని, వారిని స్వేచ్ఛగా చదువుకోనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, ఐసిడిఎస్ సూపరవైజర్ జ్యోతి, మహిళా సాధికారత కో ఆర్డినేటర్‌లు హర్ష, లికితలు, అంగన్వాడీ టీచర్ నాగమ్మ, అధికారులు పాల్గొన్నారు.

## శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### -అనంతరం సంక్రాంతి గ్రామీణ క్రీడల కరపత్రికల ఆవిష్కరణ

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ప్రపంచ స్ఫూర్తి ప్రదాత లేవండి, మేల్కొనండి, లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి అని భావి తరాల యువతకు దిశా నిర్దేశం చేసిన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శివాజీ యూత్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నోముల సిద్ధి నర్సిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి సహకారంతో సంక్రాంతి పండుగ 14, 15, 16 తేదీలలో నిర్వహించే గ్రామీణ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ చేతుల మీదుగా కరపత్రికల ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, రంగ శ్రీను, శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోరే మల్లేశం, ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, మజ్జిగ బీరయ్యా, వంగ శ్రీనివాస్, యాస గోవర్దన్ రెడ్డి, పాంజాల మధు, జెన్నైకోడే మురళి, శాంతి, కానుకుంట్ల మహేష్, మాంద్రా మహేందర్, ధీగోజు సురేంద్ర చారి, రాగటి సత్యనారాయణ, కోరే అశోక్, యాస శ్రీకాంత్, మజ్జిగ శ్రీశైలం, చేపూరి సాయి, మురారిశెట్టి సందీప్, నాతి వినయ్, లొడి మణికంఠ, కోరే దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన వీరుడు స్వామి వివేకానంద

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 12 ప్రభాతవార్త**

భారతదేశ ఔన్నత్యాన్ని, తత్వచింతనను, గొప ్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ధీశాలి స్వామి వివేకానందుకు అని తెలుగుదేశం హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్, నల్లగొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి,మండవ వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలోని వివేకానంద విగ్రహంముందు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించిన సందర్భంగా మాట్లాడారు. వివేకానంద బోధనలు ఎప్పుడు యువతకు స్ఫూర్తినిఇస్తాయన్నారు. ఆయన ప్రసంగాలు యువకుల్లో చైతన్యం నింపుతాయని అందుకే ఆయన జయంతి రోజు జనవరి 12న జాతీయ యువజన దినోత్స వంలేదా నేషనల్ యూత్ డే నిర్వహించాలని 1984లో భారత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 1985నుంచి ఏటా వివేకానందుని ఆదర్శాలు కొనసాగేలా యువజన దినోత్స వంజరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి, తెలుగుదేశం పార్టీ



అధ్యక్షులు తమ్మిశెట్టి రాములు, గరిడేపల్లి మండలపార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య ముదిరాజ్, హుజూర్‌నగర్ మండలపార్టీ అధ్యక్షులు కస్తాల కనకరత్నం, కీసరి సైదులు, అంజయ ్య, రామబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# బూరుగడ్డలో గోమాతకు గోపూజ కార్యక్రమం, కూడార్రై ఉత్సవం

**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 12 ప్రభాతవార్త**



బూరుగడ్డ గ్రామంలో గోమాతకు గోపూజ కార్య క్రమం, కూడార్రై మహోత్స వం సందర్భంగా విశేషంగా దేవాలయంలో పాయసం నివేదనతో కూడార్రై మహోత్స వం అంగరంగ వైభవంగా కను ్నల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ మహేంద్రకుమార్ పాల్గొనగా ఆయనకు ఆలయ కమిటి చైర్మన్, సభ్యులు, అర ్చకులు తీర్థ ప్రసాదాలను అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి ల క్ష్మణ్‌రావు, మరియు చైర్మన్ గండు సైదులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు, భక్తురాళ్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నులపండువగా కూడార్రై ఉత్సవం

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 12 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణంలోని కాకతీయుల కాలంనాటి శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్స వాలలో భాగంగా శు క్రవారం కూడార్రై ఉత్స వం ఘనంగా జరిగింది. ప్రాతః కాలార్చన జరిపి స్వామివార్లను భద్రపీఠంపై అర్చకులు అధిష్టింపజేశారు. విష్ణుసహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలు చేశారు. మహిళలు తిరుప్పావైనీ అనుసంధానం చేశారు. అమ్మవారిని పల్లకీలోవేంచేసి దేవాలయ ప్రదక్షణ గావించారు. మహిళలు 108గిన్నెలతో పాయసాన్ని స్వామి వారికి నివేదనగా సమర్పించారు. మహిళ భక్తులు హారతులతో నీరాజనాలు పట్టారు. కూడార్రై ఉత్స వాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా దేవాదాయశాఖ సహాయ కమీ షనర్ మహేందర్‌కుమార్ దేవాలయంను సందర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. అర ్చకులు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాన్ని సహాయ కమీషనర్‌కు అందించి సన్మానం చేశారు. మహిళలు హారతి కీర్తనలతో భక్తులను రంజింపజేశారు. ఈ కార్య క్రమంలో ఈవో గుజ్జు ల కొండారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్చకులు నరసింహాచార్యులు, భాస్కరాచార్యులు, రాఘవాచారు ్యలు, రామకృష్ణమాచార్యులు, మహిళలు వంకాయల పద్మ, భారతమ్మ, కళావతి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**నేరేడుచర్లటౌన్ జనవరి 12 ప్రభాతవార్త**



భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో నేరేడుచర్లలోని పట్టణ, మండలపార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు పార్ధనబోయిన విజయ్‌కుమార్ మాట్లాడుతూ దేశాన్ని సంఘటితం చేసేందుకు భారతమాతను పూజించాలని పిలుపునిచ్చి స్వామి వివేకానంద సాంస్కృతిక జాతీయవాదానికి బలమైన పునాది వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, పుల్లెంల సతీష్, గుమ్మడవెల్లి నిఖిల్, నాగయ్య, శంకర్‌రెడ్డి, కటికం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల ద్వారా నైపుణ్యం పెరుగుతుంది

**నేరేడుచర్లటౌన్ జనవరి 12 ప్రభాతవార్త**



క్రీడా పోటీల ద్వారా గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు క్రీడలలో నైపుణ్యం పెంపొందుతుందని ఎస్ఐ పరమేష్, జడ్‌పిటిసి నర్స య్య, ఎండివో బి.శంకరయ్యలు అన్నారు. శుక్రవారం నేరేడుచర ్ల మండలం దిర్శించర్ల గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రొ.కబడ్డీ పోటీలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడా పోటీలు నిర్వహించడం యువతీ యువకుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందుతుందన్నారు. ఈ క్రీడాపోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని జాతీయస్థాయికి ఎదగాలని కోరారు. కుల, మతాలకతీతంగా క్రీడాకారులు కలిసి మెలిసి తమ జట్టు విజయంకోసం పోటీపడుతారన్నారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో క్రీడలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, పంచాయితీ కార్యదర్శి రమ, ప్రముఖ క్రైస్తవ సంగీత దర్శకులు వికె.ఎండ్రీ, వినోద్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నివారణపై కళాజాత

**నేరేడుచర్లటౌన్ జనవరి 12 ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ నియంత్రణ సంస్థ సూచన మేరకు శ్రీసాయి ఆర్ట్స్ అకాడమీ కళాకారులు శుక్రవారంనేరేడుచర్ల మండలం దిర్శించర్ల, పాలకీడు మండలం జాన్‌పహాడ్ గ్రామాలలో పల్లె సుద్దులు కళాజాత ప్రదర్శించారు. కళాజాత ప్రదర్శన ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన కల్పించి నియంత్రణ చర్యల గురించి, వివిధ రకాల వ్యాధుల నివారణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర ్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.






# ఘనంగా సామూహిక కుంకుమార్చనలు

**మేళ్లచెరువు జనవరి 12 ప్రభాతవార్త**



స్థానిక శ్రీగోదాభూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాస ఉత్స వ కార్య క్రమాల్లో భాగంగా సామూహిక కుంకుమార్చనలు, అభిషేకములు, సహ స్రనామఅర్చనలు, సప్తహారతులు, 29వ భాగం పాశురపఠనములు, ప్రవచనములు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. కుడార్రై ప్రసాదములకు 200లీటర్లు పాలుఇచ్చిన దాతలు కొప్పు రావూరి సుబ్రహ్మణ్యం, పూర్ణచంద్రరావు సోదరులను, 200 కేజీల పంచాదార, 15 కేజీల నెయ్యి, 15 కేజీల జీడిపప్పు, 15 కేజీల కిస్మస్ ఇచ్చిన దాతలను అభి నందించి ఆశీర్వదించారు. గజవల్లి రమేష్ ప్రసన్నలక్ష్మి, బండారుపల్లి రామకృష్ణ పావని, ఉల్లి కోటేశ్వరరావు ప్రియాంక దంపతులు పూజాపీటలపై ఆశీనులయ్యారు. సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు ఉత్స వ పూజా కార్య క్రమాలను నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా యువజన దినోత్సవం




**నేరేడుచర్లటౌన్ జనవరి 12 ప్రభాతవార్త**

నేరేడుచర్ల లయన్ ్సక్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ యువజన దినోత్స వాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ ్సక్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడి ్డ, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, మాజీ అధ్యక్షుడు సుంకర క్రాంతికుమార్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వామి వివేకానంద తన ఉపన్యాసంలో యువతకు స్ఫూర్తిని కలిగించడం, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికిచాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. స్వామి వివేకానంద తన ఉపన్యాసాలతో, రచనలతో యువతను ఉత్తేజపరుస్తూ యువతకు స్ఫూర్తి ప్రదాత అని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని భారతదేశ ఔన్నత్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ ప్రిన్సిపాల్ మాధవి, లయన్ ్సక్లబ్ కార ్యదర్శి జిలకర రామస్వామి,

# మంత్రి ఉత్తమ్ చొరవతో మంచినీటి బోర్లు, సిసి రహదారులు

## - ఎంపిపి గోపాల్, జడ్‌పిటిసి బుజ్జి మోతీలాల్

*నేరేడుచర్లటౌన్ జనవరి 12 ప్రభాతవార్త*



జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కోసం మంత్రి ఉత్తమ్ చొరవతో దర్గా పరిసర ప్రాంతాలలో పలుచోట్ల మంచినీటి బోర్ల నిర్మాణం చేపడుతున్నట్లు పాలకవీడు ఎంపిపి భూక్యా గోపాల్‌నాయక్, జడ్‌పిటిసి మాలోత్ బుజ్జి మోతీలాల్‌నాయక్‌లు అన్నారు. శుక్రవారం జాన్‌పహాడ్ దర్గా సమీపంలో మంచినీటి బోరు పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడారు. ప్రతి ఏడాది ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగిపోతుండటంతో అందుకు తగినట్లుగా మంచినీటి సౌకర్యం కొరకు మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించి డిఎంఎఫ్‌టి నిధుల నుండి రూ.13లక్షలు మంజూరు చేయించారని తెలిపారు. అలాగే మంత్రి ఉత్తమ్ ఎంపి నిధులనుండి కల్మెటతండాకు మంజూరు చేసిన రూ.4లక్షల నిధులతో సీసిరోడ్డు పనులను నేడు ప్రారంభించినట్లు పాలకవీడు మండల అభివృద్ధికి ఎప్పుడు కోరినా వెంటనే నిధులు మంజూరు చేస్తున్న అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సుబ్బారావు, మండల కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతీలాల్ నాయక్, జాన్‌పహాడ్ దర్గా సర్పంచ్ గోరి, ఎంపిటిసి విజయ్, వెంకట్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు శోభన్, ఎస్టీసెల్ అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికకు పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 12 ప్రభాతవార్త*




త్వరలో జరగనున్న నల్లగొండ- ఖమ్మం- వరంగల్- పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఉప ఎన్నికకు నవంబర్ 1, 2020నాటికి డిగ్రీ పూర్తయిన పట్టభద్రులుఓటర్‌గా నమోదు చేసుకొని ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపిడివో కార్యాలయంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన, కొత్త ఓటర్ల నమోదు సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్‌గా నమోదై ఓటు వేసినవారు సైతం తిరిగి తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. కొత్తగా ఓటు నమోదు చేసుకునే ఎవరైనా ఫాం 18 ఆన్‌లైన్‌లో గానీ, ఆఫ్‌లైన్‌లోకానీ నింపిదరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందుకోసం ఓటర్ యొక్క ఫొటో, డిగ్రీ పట్టా, ఓటర్ క్రమసంఖ్యతోపాటు ఇతర వివరాలను అందులో పొందుపరచాలని తెలిపారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలననుసరించి రెవిన్యూసిబ్బంది, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు ఓటు అవగాహన కల్పించి అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయించాలని తెలిపారు. కొత్త ఓటర్‌గా నమోదు చేసుకునేందుకు ఫిబ్రవరి 6వరకు చివరి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ తహసిల్దార్ నాగార్జునరెడ్డి, తహసిల్దార్లు ఎల్.మంగ, సురిగి సైదులు, టి.సురేందర్‌రెడ్డి, పి.జ్యోతి, బి.కవిత, వి.శ్రీదేవి, ఎంపిడివో లావణ్య, డిటిలు కమలాకర్, సుధా, లావణ్య, ఎంఈవోలు బి.సైదానాయక్, చత్రునాయక్, ఉపాధ్యాయసంఘాల నేతలు రాజశేఖర్‌రెడ్డి, విజయ్‌కుమార్, రెవిన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

*కొండమల్లేపల్లి 12 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మన కార్యాలయం మనందరి కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంపిపి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్వామి వివేకానంద నరుడే నారాయణుడని మానవ సేవే మాధవ సేవ అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. యువశక్తి అనేది అను శక్తి కంటే బలమైందని యువజన చైతన్యమే లక్ష్యంగా యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని నేటి యువత అతని సూక్తులను ఆదర్శంగా తీసుకోని ప్రపంచం గుర్తించేలా ఎదగాలని అన్నారు. దేశ ప్రతిష్టతను విశ్వవ్యాపితం చేసిన చైతన్య మూర్తి ఆ మహానీయుడికి శతకోటి వందనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు జగన్‌నాయక్, ఉప సర్పంచ్ గంధం సురేష్, చెన్నారం మాజీ ఎంపిటిసి లాలునాయక్, సర్దార్ రవి, బూడిద వెంకటయ్య, గోపి, ఖదీర్, సేవనాయక్, రమేష్ నాయక్, నాగేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అడ్డుకోవాలి

*శాలిగౌరారం 12 ప్రభాతవార్త*

మైనర్ బాలికలకు బాల్య వివాహాలు చేయడాన్ని అడ్డుకోవాలని శాలిగౌరారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలో మహిళా సాధికారికత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ జ్యోతి మాట్లాడుతూ ఆడపిల్లల చదువుతోనే ఆ కుటుంబం అన్ని రంగాల్లో రాణిస్తుందని అన్నారు. బాలికలు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే వారు మానసికంగా, శారీరకంగా ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తరాల శోభరాణి, లలిత, వసంత, అనిత, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# జన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి

*కొండమల్లేపల్లి 12 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గుమ్మడవల్లి గ్రామంలో శుక్రవారం జన చైతన్య యువజన సంఘన ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువతకు స్ఫూర్తి ప్రదాత దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి ఆ మహానీయుడికి శతకోటి వందనాలు తెలుపుతూ జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య యువజన సంఘం నాయకులు షేక్ ఫయాజ్, శంకర్, శ్రీనివాస్ యాదవ్, మారం వెంకట్‌రెడ్డి, యాదయ్య యాదవ్, మహేష్, శివ యాదవ్, ఇర్షాద్, యువత తదితరులు పాల్గొన్నారు.




# లింగగిరిలో సంక్రాంతి క్రీడలు

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 12 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నేడు లింగగిరిలో గ్రామీణ క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు సంక్రాంతి క్రీడా సంబరాల కమిటి కన్వీనర్ ఎండి.నిజాముద్దీన్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమాల ప్రారంభోత్సవానికి కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి రానున్నారని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించనున్నామని తెలుపుతూ ఈ సందర్భంగా జనవరి 12నుండి 15వరకు రాష్ట్ర స్థాయి పురుషుల కబడ్డీ పోటీ, మహిళ కోలాట పోటీ, చెస్, క్యారమ్‌తోపాటు గ్రామస్థాయి మహిళలకు తాడులాగుట, ముగ్గుల పోటీ, అలాగే 60సంవత్సరాలు నిండిన వృద్ధులకు లక్కీసర్కిల్, పాసింగ్‌బాల్ వంటి పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే గ్రామంలో మహా రక్తదాన కార్యక్రమం ఈనెల 13న 9గం.లకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## యువతకు ఆదర్శం, స్ఫూర్తి స్వామి వివేకానంద

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 12 ప్రభాతవార్త*



యువతకు ఆదర్శం, స్ఫూర్తి స్వామి వివేకానంద అని వివేకానంద విగ్రహ కమిటి అధ్యక్షులు, ప్రియదర్శినీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పశ్య శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం వివేకానందుని 162 జయంతిని పురస్కరించుకొని హుజూర్‌నగర్‌లోని ఇందిరాచౌక్ వద్దగల వివేకానందుని కాంస్య విగ్రహానికి విగ్రహ కమిటి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌తోపాటు పలువురు నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటి అధ్యక్షులు, ప్రియదర్శినీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పశ్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ యువతకు ఆత్మవిశ్వాసం, కార్యసాధకశక్తి ఉందని తెలిపిన మహనీయుడు వివేకానందుడు అన్నారు. ఆత్మవిశ్వాసం ఉన్న కొందరి వ్యక్తుల చరిత్రనే ప్రపంచ చరిత్ర అని స్వామి వివేకానంద తెలియజేశారన్నారు. అతి చిన్న వయసులోనే మరణించినప్పటికీ భారతదేశ ఖ్యాతిని, గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడు అన్నారు. నమ్మకంతో చేసే ప్రతి పనిలో విజయం లభిస్తుంది, అపనమ్మకం అనేది మరణంతో సమానమని యువతకు ధైర్యసాహసాలు నూరిపోసిన వ్యక్తి స్వామి వివేకానంద అని తెలిపారు. యువశక్తిని ప్రపంచానికి పరిచయం చేసిన ఆయన బోధనలు నేటి యువత తెలుసుకొని దానిని ఆచరణలో పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్లు శివారెడ్డి, నాగన్నగౌడ్, సిఐ రామలింగారెడ్డి, ఒరుగంటి నాగేశ్వరరావు, రాములు, పాలకూరి బాబు, సూర్యప్రకాశరావు, అప్పారావు, అంకతి అప్పయ్య, కుక్కడపు రామ్మోహన్‌రావు, దయానంద్, వెంకటేశ్వర్లు, పొలిశెట్టి లక్ష్మి నరసింహారావు, అనంతరాములు, కనకాంబర్‌కుమార్, కోటేశ్వరరావు, పలువురు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి ముగ్గుల పోటీలు

*శాలిగౌరారం 12 ప్రభాతవార్త*

సంక్రాంతి పండుగ సందర్భంగా శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ లయన్ యంగలి రామకృష్ణగౌడ్ సహకారంతో మహిళలకు ఈ నెల 14న ఆదివారం మార్కెట్ యార్డులో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని మండలంలోని అన్ని గ్రామాల మహిళలు పాల్గొనవచ్చు. ఉదయం 10 గంటల లోపు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలి. ఎవరి ముగ్గుల కలర్స్ వారే వెంట తెచ్చుకోవాలి. మంచిగా వేసిన ముగ్గులకు ప్రత్యేక బహుమతులు ఇవ్వబడును. మండలంలోని మహిళలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాం. వివరాలకు ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోగలరు. సెల్ : 9849718488, 8096417100, 9640143435. బహుమతులు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్య అతిథిగా విచ్చేసి అందజేస్తారు.

# యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలి

- పిఏపల్లిలో ఉత్సాహంగా 30మంది యువకులు రక్తదానం
-350 మందికి ఉచిత వైద్యసేవలు అందించిన రివర్‌నిమ్స్ డాక్టర్లు
-సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి,జనవరి12,ప్రభాతవార్త:

నేటి యువత సమాజంలో స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి, గుడిపల్లి ఎస్ఐ రంజిత్‌రెడ్డి అన్నారు,శుక్రవారం నాడు స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహాని ్నకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం నల్లగొండ రివర్‌నిమ్స్, సూర్య హాస్పిటల్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యాశిబిరంలో గ్రామంలోని యువకులు ఉత్సాహంగా 30 మంది రక్తధానం చేయడం జరిగింది,రివర్‌నిమ్స్ డాక్టర్లు మండలంలోని 350 మందికిపైగా ఉచితవైద్యం,పరిక్షలతో పాటు వారికి మందులను కూడా ఉచితంగా సరాపర చేసినారు,అనంతరం సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన నేను నా గ్రామంలోని ప్రజలకు వైద్యాసేవలు అందించడం నాకు చాల ఆనందంగా ఉందని ఆయన అన్నారు,గ్రామంలోని ప్రజలకు ఎలాంటి వైద్యాపరమైన సమస్యలు వచ్చినప్పుడు నా వంతుగా వారికి ఉచితంగా వైద్యా సేవలు,శస్త్ర చికిత్స లు,జనరల్ సర్జరీలు చేయడంతో పాటు వారికి సలహాలు.సూచనలు చేయడానికి సహకరిస్తానని ఆయన అన్నారు,గ్రామంలోని యువత చెడు మార్గాల్లో ప్రయాణించకుండా ఎంతోమంది మహానీయులను ఆదర్శంగా



తీసుకొని వారు అడుగుజాడలల్లో నడుచుకున్నప్పుడే మన తల్లిదండ్రులకు,మన గురువులకు, మన ఊరుకు మంచి పేరు వస్తుందని ఆయన అన్నారు,గ్రామంలో నెలలో రెండు రోజులు ప్రజలకు అ ందుబాటులో ఉంటూ వారికి ఉచిత సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోర్ల సైదమ్మ శ్రీనివాస్, రివర్‌నిమ్స్ డాక్టర్లు శాశంక్, యువచందన్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, యువకులు అంజిరెడ్డి, రఘమరెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నాగార్జునచారి. తదితరులు పాల్గోన్నారు.

## గుండెపోటుతో అంగన్వాడీ టీచర్ మృతి

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండల పరిధిలోని మానాయికుంట గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ రామలింగమ్మ(52) గురువారం గుండెపోటుతో మృతిచెందారు. ఆమె భౌతికకాయానికి సిడిపిఓ జోష్ణ నివాళి అర్పించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుండి మంజూరైన రూ.20వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మధురమ్మ, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు సంప్రదించి మృతురాలి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం కాలమాని ఆవిష్కరణ

పెన్‌పహాడ్,12జనవరి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర బంజార ఉద్యోగుల సేవా సంఘం కాలమానిని శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్.వెంకట్‌రావ , ఆడిషనల్ కలెక్టర్ సిహెచ్ ప్రియాంకలు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి.మంగత్య నాయక్,ప్రధాన కార్యదర్శి డి. అజయ్ నాయక్,జిల్లా వ్యవసాయ అధికారి రామారావు, సివిల్ సప్లై అధికారి రాంపతి నాయక్, డిఈవో అశోక్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్, గౌరవాధ్యక్షులు జి.సోమని నాయక్, ఎంఈవో పి. ధారా సింగ్ రాథోడ్, బాలు నాయక్, ఏఈఎస్ పాండు నాయక్,లింగా నాయక్, గోపి నాయక్, ఏఇఓ కృష్ణ సందీప్, జి.హుస్సేన్ నాయక్, ఐసిడిఎస్ చందు , ఎస్‌బిఐ తవుర్యా నాయక్, రాంసింగ్ నాయక్, మంజుల, కమల, దీప్‌సింగ్ నాయక్; రమేష్, డి.రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, బంజారా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

నూతన్‌కల్,12జనవరి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని రైతుబజార్ చికెన్ సెంటర్ యజమాని గొడిశాల రేణుక లింగరాజుల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని ,వారు చూపిన సన్మార్గంలో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ, ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడినడ, నాయకులు రాజు బహదూర్ రెడ్డి, కేశవాచారి, గోడిశాల సత్య,వివేక్ , గోడిశాల వివేక్ రామ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వరాలయంలో ఘనంగా "కుడారై ఉత్సవం"

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని అతిపురాతమైన శ్రీవేంకటేశ్వరాలయంలో ధనుర్మాస ఉత్స వాల్లో భాగంగా ఘనంగా "కుడారై ఉత్స వం" నిర్వహించారు. ఉదయం ఆలయంలో తిరుప్పావై సేవ, శ్రీగోదాదేవి పాకురం, అభిషేకార్చనలు, స్వామి వారి ఉత్స వ విగ్రహాల ముందు ఇత్తడి గంగాళములతో ప్రత్యేకంఒగా తయారు చేసిన పాయసాన్ని నైవేద్యంగా పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

## పిఏసిఎస్ చైర్మన్‌గా నాగం జయసుధ

నూతన్‌కల్,12జనవరి, ప్రభాతవార్త:



మండల పిఏసిఎస్ చైర్మన్‌గా నాగం జయసుధను నియమించినట్లు డిస్ట్రిక్ కోఆపరేటివ్ ఆఫీసర్ శ్రీధర్ తెలిపారు. ఇంతకుముందు చైర్మన్‌గా ఉన్న వెంకన్నకు అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ సరైన సమాధా నాలు తెలుపకపోవడంతో అతనిని బాధ్యతల నుండి తొలగించినట్లు తెలిపారు.

## వైభవంగా కూడార్రై పాయస నివేదన

ఆత్మకూర్,12జనవరి, ప్రభాతవార్త:



మండడల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్స వాలలో భాగంగా శుక్రవారం కూడార్రై పాయస నివేదన ఉత్స వాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు ఆలయ అర్చకులు ధనుర్మాస విశిష్టతను , కూడార్రై పాయస వైభవాన్ని భక్తులకు వివరించారు. స్వామి, అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పాయసాన్ని భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నూగురు వెంకట రంగాచారి, శ్రీనివాసాచారి, రమాకాంత్, శ్రీకాంత్, గ్రామస్తులు చినుముల రాంరెడ్డి, లింగారెడ్డి,చంద కృష్ణమూర్తి,కొనతం జయమ్మ, పందిరి కవిత, స్వర్ణలత,భక్తులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని కల్లూర్,జోగిన్‌పల్లి అయా గ్రాయాల్లో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలా చాటిచెప్పిన మహోన్నత మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు అయోధ్య అక్షింతలు

పెన్‌పహాడ్,12జనవరి, ప్రభాతవార్త:



గడపగడపకు అయోధ్య అక్షింతలను అందిస్తున్నట్లు జెడ్పీటిసి మామిడి అనిత అంజయ్య, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భం గా శుక్రవారం గ్రామానికి చేరుకున్న అయోధ్య అక్షింతలను శ్రీరామ నామస్మరణతో గ్రామంలో ఇంటింటికీ తిరిగి అందిచారు. ఈ నెల 22న రామమందిరం పునప్రారంభం అవుతున్నందున వేద పండితుల ద్వారా పూజలు నిర్వహించిన అక్షింతలను పవిత్రంగా భావించి వారివారి గృహా లో భద్రపరుచుకోవాలన్నారు.అదేవిదంగా మండలంలోని అన్నారంబ్రిడి గ్రామంలో సర్పంచ్ మీసాల రమణ దేవయ్య ఆధ్వర్యంలో అయోధ్య అక్షింతలను ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మామి డి రేవతి, పరంధాములు, గంగిరెని మంగమ్మ, మామిడి చిన్న, తండా ఎల్లయ్య, ఎగ్గడి పురుషోత్తం, చట్టు వెంకటేశ్వర్లు, మీసాల లింగయ్య, ఎగ్డడి మురళి, గజ్జెల ధర్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ పథకాలపై అవగాహన

పెన్‌పహాడ్,12జనవరి, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని దూపహాడ్ చెట్ల ముకుందాపురం గ్రామాలోల శుక్రవారం ఆరోగ్య మిత్ర రమణ ఆద్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వివిద శాఖలకు చెందిన అధికారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు రవీందర్, మనిషా, హెచ్‌ఈఓలు చంద్రశేఖర్‌రాజు, శ్రీనివాస్, ఏఎన్‌ఎంలు సుజాత, ఇందిర, ఆశ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# పంతంగి టోల్‌గేట్‌కు తాకిన 'సంక్రాంతి' ట్రాఫిక్

## రాకపోకలను సులభతరం చేసిన పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు..




**చౌటుప్పల్, జనవరి 12 ప్రభాతవార్త**
హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి గ్రామంలోని టోల్ ప్లాజా వద్ద ప్రయాణికులతో శుక్రవారం కిటకిటలాడింది. కిలో మీటర్ల దూరం వాహనాలు పేరుకపోయాయి. గంటలు గడిస్తే తప్పా టోల్ గేట్ దాటే పరిస్థితి లేకుండా పోయింది. సంక్రాంతి పర్వదినం సందర్భంగా హైద్రాబాద్‌లో ఉంటున్న సీమాంధ్ర ప్రాంతానికి చెందిన వారు ప్రత్యేక వాహనాలను తీసుకుని స్వగ్రామాలకు తరలి వెళ్తున్నారు. ఆది, సోమవారాల్లో బోగి, సంక్రాంతి పర్వదినాలు కావడంతో ఆంధ్ర, కోస్తా ప్రాంతాలకు చెందిన లక్షలాది మంది ఇంటి బాట పట్టారు. హైద్రాబాద్ నుంచి తెల్లవారుజాము నుంచే వాహణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని తంగడపల్లి చౌరస్తా వద్ద ఉన్న రోడ్ క్రాస్‌లో బారీకేట్లు ఏర్పాటు చేసి పట్టణంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. టోల్ ప్లాజా వద్ద సంక్రాంతి పర్వదినం కావడంతో తెల్లవారు జాము నుంచే హైద్రాబాద్ వైపు నుంచి విజయవాడ, గుంటూరు వైపు భారీ ఎత్తున వాహనాలను వెల్లడం ఆరంభమయ్యాయి. ఉదయం 5 గంటల నుంచి టోల్ ప్లాజా వద్ద ఫాస్టాగ్‌లు సరిగ్గా పనిచేయకపోవడంతో వాహనదారులు కొంత జాప ్యం చోటు చేసుకుంది. పండుగ కోసం ఆనందంతో బయలుదేరిన ప్రయాణికులంతా రహదారిపై పిల్లలతో నానా ఇక్కట్లకు గురయ్యారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుని పట్టణంలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించారు.

# ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలి



**చిట్యాల, జనవరి 12, ప్రభాతవార్త:**
ప్రజాపాలన చిట్యాల కార్యక్రమంలో వచ్చిన అభయహస్తం 6 గ్యారెంటీల స్కీములకు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా ఆన్‌లైన్ చేయాలని స్టేట్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజినల్ డైరక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. చిట్యాల మున్సిపాలిటీలోని కార్యాలయంలో శుక్రవారం జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుల సంబంధించి ఎలాంటి తప్పులు లేకుండా డాటా ఎంట్రీ చేయాలని ఆయన కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. డాటాఎంట్రీ పకడ్బందీగా జరిగేలా మున్సిపల్ అధికారులు తగిన పర్యవేక్షణచేయాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ ప్రత్యేక అధికారి ఖాజా అలీ, మున్సిపల్ కమీషనర్ మందడి రామదుర్గారెడ్డి ఉన్నారు.

# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

## తంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్

**మోత్కూర్ ప్రభాతవార్త:**
జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మోత్కూర్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతిన వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతీయ యువజన దినోత్సవం, వివేకానంద స్వామి జయంతి సందర్భంగా అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ అయిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ప్రకృతి విపత్తు సమయాలలో రెడ్ క్రాస్ చేస్తున్న సేవలు అభినందనీయమని, యువత రెడ్ క్రాస్ సంస్థలో భాగస్వాములై యువసమాజానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా పనిచేస్తున్న రెడ్ క్రాస్ సంస్థకు తన వంతు సహాయం చేస్తానని మాట ఇచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 70 మంది రక్తదాతల నుండి రక్తాన్ని సేకరించి నలగొండ రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రానికి పంపించారు. యాదాద్రి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ.. రక్తాన్ని ఎక్కడో ఫ్యాక్టరీలో ఉత్పత్తి చేసేటువంటిది కాదని, ప్రతి మనిషి సంవత్సరంలో మూడుసార్లు రక్తదానం



చేయవచ్చని, ఒక యూనిట్ రక్తము మూడు ప్రాణాలు కాపాడవచ్చు అని, అంతేకాకుండా రక్తదానం చేసినటువంటి వాళ్లకి గుండెపోటు లాంటి రుగ్మతలకు దూరంగా ఉంటారని అన్నారు. రెడ్ క్రాస్ సంస్థకు తమ పూర్తి సహకారాన్ని అందించాలని ఎమ్మెల్యేలు కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, డివిజన్ చైర్మన్ సద్ది వెంకటరెడ్డి, జిల్లా డైరెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, ఎస్ఎన్ చారి, మోత్కూరు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఓ.సత్యనాద్, మెట్టు జిల్లా అధ్యక్షుడు బీసు మచ్చగిరి, అనిల్ చేపూరి, ప్రసాద్, అహ్మద్, ఎస్.భాస్కరాచారి, జిఎల్ఎన్ రెడ్డి, యువసేన ప్రతినిధులు శివ నవీన్, లోడే మహేష్, నవీన్, సురేష్, నట్టు, దొండ నవీన్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పి.సోమిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జి.రామచంద్ర గౌడ్,కరుణాకర్ రెడ్డి, నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

# తీవ్రగాయాలతో జింక లాభ్యం



**చింతపల్లి ప్రభాతవార్త:**
తీవ్ర గాయాలతో జింక లభ్యమైన సంఘటన చింతపల్లి మండలం కుర్మేడు గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీస్‌లు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కుక్కలు తర్మతూ గాయపడిన జింకను చూసి పోలీస్‌లకు స్థానికులు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన జింక వద్దకు చేరుకొని ప్రథమ చికిత్స నిమిత్తం చింతపల్లి పశు వైద్యశాలకు తరలించడం జరిగింది. వెటర్నరి లైవ్ స్టాక్ ఆఫీసర్ షేక్ మదార్ ప్రథమ చికిత్స చేసి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉదయ్‌కు జింకను అప్పగించడం జరిగింది. అనంతరం ఆయన నల్గొండ అటవీ శాఖ అధికారులకు అప్పగించడానికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వెటర్నరీ సిబ్బంది, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి సీజన్ పంటల సాగుపై జిల్లా కలెక్టర్ సమీక్ష



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**
వ్యవసాయ, మత్స్యశాఖ, ఎక్సైజ్ శాఖల అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానికసంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్‌పాటిల్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో సమీక్షించారు.జిల్లాలో వరి, పత్తి పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌ఫామ్, పండ్ల తోటలు, కూరగాయల సాగుచేసేలా రైతులకు అవగాహన కలిగించాలన్నారు. నాబార్డ్ ద్వారా ఆయిల్ తయారీ, వ్యవసాయ సంబంధ సూక్ష్మ, చిన్న పరిశ్రమలు, కోల్డ్ స్టోరేజి యూనిట్‌లకు రుణసదుపాయం కల్పించి యూనిట్లను గ్రౌండింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు సరిపడా ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.. క్రాప్ బుకింగ్ యాప్‌లో వ్యవసాయ విస్తరణ అధికారులు పంటల నమోదు ఫెర్టిలైజర్ స్టాక్ వెరిఫికేషన్ ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.ఎక్కడా లోటుపాట్లకు తావు లేకుండా చూడాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.వ్యవసాయ పంటల తో పాటు పాడి, సేరికల్చర్ పట్ల రైతులను వ్యవసాయ, ఉద్యాన శాఖ, పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రోత్సహించాలని అన్నారు జిల్లాలో ఏ పంటలు వేస్తే ఎక్కువ ఉత్పత్తి వస్తాయో ఆయా అంశాలపై అధికారులను స్టడీస్ కొరకు పంపించి వ్యవసాయ రంగంలో పెను మార్పులు తీసుకురావాలని ఆమె అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖ ద్వారా జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో చేపల మార్కెట్ లు ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని, రీ సర్క్యూలేటరీ అక్వా సిస్టం యూనిట్ లు ఏర్పాటు చేసే చేపల పెంపకం కు ప్రోత్సాహం కల్పించాలని మత్స్య శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, మత్స్య శాఖ అధికారి వెంకయ్య, వ్యవసాయ శాఖ ఏ .డి.లు పాల్గొన్నారు.

ఎక్సైజ్‌శాఖపై సమీక్షా... మద్యం అక్రమ రవాణా నిరోధించేందుకు చెక్ పోస్ట్ ల్లో నిఘా పెంచాలని ఎక్సైజ్ అధికారులను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశించారు.జిల్లాలో ఎక్కడా కూడా అక్రమంగా మద్యం నిల్వ, సరఫరా, అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నందున ఎక్సైజ్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకోసం పనిచేసిన వారికే నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ బొడ యాదగిరి శుక్రవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.




# సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

## పివి శ్యామ్ సుందర్ రావు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండలం పడాల హైస్కూల్‌లో పీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాదాద్రి బీజేపీ జిల్లా అధ్యక్షులు పివి శ్యామ్ సుందర్ రావు సహకారంతో మహిళా మోర్చా వారు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ.. సంక్రాంతి సంరాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పథకాలను కళ్లకు కట్టిన విధంగా ముగ్గుల రూపంలో వేయడం జరిగిందని, పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలుపుతూ ప్రత్యేక బహుమతులు అందజేశారు. మహిళా అభ్యున్నతే మోడీ లక్ష్యం అన్నారు. మహిళా అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు వివరించి ప్రతి ఒక్కరు కూడా పథకాలన్నింటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అందులో భాగంగా ఉజ్వల గ్యాస్, ఆయుష్మాన్ భారత్, రేషన్ బియ్యం, విశ్వకర్మ యోజన లాంటి మరెన్నో పథకాలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి మాధురి చంద్ర లక్ష్మి, సర్పంచులు పడాల వనిత శ్రీనివాస్, జక్కుల శ్రీవాణి వెంకటేష్, మేకల లావణ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దిరెడ్డి సుభాష్ రెడ్డి, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరుగా శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, మేకల శ్రీను, పెండెం నరసింహులు, బానోతు నరేందర్, శత్రు నాయక్, దొనికేన రాజు, చాను పాషా, ఆకుల భాస్కర్, పరమేష్, వల్లకాటి వెంకటేష్, గొర్ల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

